జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 05, ఆగస్టు 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం




# పాపం..

## 95 బ్యాచ్ ఎస్ఐలు!

- ప్రమోషన్ల కోసం నిరీక్షణ
- మూడు దశాబ్దాల సర్వీస్ లో మిగిలింది అన్యాయమే?
- 1995 బ్యాచ్ ఎస్ఐల పరిస్థితి దయనీయం
- 2009లో సీఐలుగా ప్రమోషన్... అప్పటినుంచీ అదేస్థాయిలో విధులు
- రాష్ట్ర విభజన తర్వాత కూడా జరగని న్యాయం కన్వర్షన్లు, రిటైర్మెంట్ పీరియడ్ పెంపుతో మరింత దెబ్బ
- తమను ఈ సర్కారైనా ఆదుకోవాలని వేడుకోలు
- కూటమి సర్కారయినా కరుణిస్తుందా?

(రమణ, మచిలీపట్నం)

1995 బ్యాచ్‌లో ఎస్ఐలుగా ఎంపికై 2009లో సీఐగా ప్రమోషన్లు పొందిన అధికారులను దురదృష్టం వెంటాడు తోంది. గత 15 సంవత్సరాలుగా ఎటువంటి ప్రమోషన్లు లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తమ బ్యాచ్‌కి చెందిన వారు తెలంగాణలో డీఎస్పీ,, అడిషనల్ ఎస్పీలుగా కూడా ప్రమోషన్లు పొందితే.. తాము మాత్రం ఇంకా సీఐలుగానే మిగతా.. 2లో



# కూటమి కళ్లలో 'ఇసుక' ట్రాన్స్‌పోర్టర్ల

- దేవుడు వరమిచ్చినా కరుణించని పూజారులు
- ట్రాన్స్‌పోర్టర్ల వేలరూపాయల దోపిడీతో సర్కారుకు అప్రతిష్ట
- ఉచిత ఇసుక ఇచ్చినా ఫలితం దక్కని వైనం
- గత సర్కారు కంటే ఎక్కువ రేట్లతో ఇసుక అమ్మకాలు
- ఓవర్ లోడింగ్ విధానం సమీక్షించాలంటున్న కూటమి నేతలు
- ట్రాన్స్‌పోర్టర్ల ఇష్టారాజ్యంతో కూటమి సర్కారుకు చెడ్డపేరు
- టన్ను ఇసుక 750 రూపాయలు
- జగన్ హయాంలో 650 రూపాయలు
- వేలకోట్ల ఆదాయం వదులుకున్నా సర్కారుకు దక్కని కీర్తి
- నియంత్రణ-నిఘా లేక వేలకోట్లు పరులపాలు
- దళారీలతో ఫ్రీ ఇసుక పాలసీకి తూట్లు
- ట్రాన్స్‌పోర్టర్లకు ముకుతాడు వేసేదెవరు?
- చర్యల కొరడా ఝుళిపించకపోతే బాబు ఇమేజీకి డ్యామేజీనే
- 'మహానాడు' క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిన నిజాలు

(మార్తి సుబ్రహ్మణ్యం-వాసిరెడ్డి రవిచంద్ర)

దేవుడువరమిచ్చినా పూజారి కరుణించకపోవడమంటే ఇదే. ఏపీలో ఉచిత ఇసుక విధానం ప్రకటన, కూటమి సర్కారుకు సామాన్యులలో ఇమేజి తెచ్చిపెట్టింది. గ త జగన్ సర్కారులో జేపీ కంపెనీకి వేలకోట్ల రూపాయల కాంట్రాక్టు కట్టబెట్టి, అందులో వందలకోట్లు కొట్టేసిన విధానంతో న ష్ట పోయిన సామాన్యులు-బిల్డర్లకు.. బాబు సర్కారు ఉచిత ఇసుక ప్రకటన



ఊరటనిచ్చింది. నిజానికి ప్రభుత్వం దాని వల్ల వేలకోట్ల ఆదాయం వదులుకుంది. ఉచిత ఇసుక ప్రకటనతో సామాన్యులు, చంద్రబాబు ఫొటోలకు పాలాభిషేకం చేసి సంబరం చేసుకున్నారు.

అయితే ఉచిత ఇసుక కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురాకపోగా.. జగన్ సర్కారు కంటే ఎక్కువ రేట్లు ఉన్నాయన్న అపప్రద మూటకట్టుకుంటున్న పరిస్థితి. దానికి కారణం ఇసుక సరఫరాపై నిఘా-నియంత్రణ కరవవడమే. ఇసుక యార్డుల వద్ద వినియోగదారులకు, కూటమి ప్రభుత్వం ఉచితంగానే ఇసుక అందిస్తున్నప్పటికీ.. ట్రాన్సుపోర్టర్ల ధనదాహం, అత్యాశ, దోపిడీ కలసి వెరసి.. ఉచిత ఇసుక పాలసీకి తూట్లు పొడిచేలా మారింది.

ట్రాన్స్‌పోర్టర్ల ధరలతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేన ప్పటికీ.. విమర్శలు మాత్రం ప్రభుత్వమే ఎదుర్కొంటున్న వైచిత్రి. అంటే ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తున్నప్పటికీ ట్రాన్సుపోర్టు విధిస్తున్న దారుణమైన ధరలతో, ఉచిత ఇసుక వల్ల ఉపయోగం మిగతా.. 2లో



## బలగం సినిమాకు ప్రతిష్టాత్మక

# ఫిలింఫేర్ అవార్డు

- ఉత్తమ చిత్రం: బలగం
- ఉత్తమ నటుడు: నాని (దసరా)
- ఉత్తమ నటి: కీర్తి సురేష్

హైదరాబాద్,

కుటుంబబంధాల అవసరాన్ని చాటిచెప్పిన 'బలగం' సినిమాకు ప్రతిష్టాత్మక ఫిలింఫేర్ అవార్డు దక్కింది. ఉత్తమ చిత్రంగా బలగం, ఉత్తమనటుడిగా నాని, ఉత్తమ నటిగా కీర్తి సురేష్ 2024 ఫిలింఫేర్ అవార్డు దక్కించుకున్నారు.

**2024 ఫిలింఫేర్ అవార్డ్ విజేతలు వీరే**

ఉత్తమ చిత్రం: బలగం

ఉత్తమ దర్శకుడు: వేణు ఎల్దండి (బలగం) మిగతా.. 2లో

### మార్చికల్లా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో

# పూర్తి స్థాయిలో విద్యుత్

- సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలవండి
- దామరచర్ల నుండి పవర్ ప్లాంట్ కు ఫోర్ లైన్ బైపాస్ రోడ్డు పై వారంలో నివేదిక ఇవ్వండి
- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్, మహానాడు:

వచ్చే ఏడాది మార్చి కల్లా ఎట్టి పరిస్థితిలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగాల్సిందేనని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని జెన్కో అధికారులను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన జెన్కో ఉన్నతాధికారులతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనుల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటి యూనిట్ అక్టోబర్ 30 కల్లా, రెండో యూనిట్ అక్టోబర్ 15 కల్లా, మూడో యూనిట్ వచ్చే ఏడాది ఫిబ్రవరి, నాలుగో యూనిట్ ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి, 5వ యూనిట్ వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్లాంట్లో పనిచేసే కొద్దిమంది



అధికారులు, సిబ్బంది జ్వరాలతో బాధపడుతున్నారు ఫలితంగా పనుల్లో కొంత జాప్యం జరుగుతున్నట్టు సమావేశంలో జెన్కో అధికారులు వివరించారు.

సిబ్బంది సంక్షేమమే ప్రధానం వెంటనే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయండి, దోమల బారి నుంచి అధికారులు, సిబ్బందిని కాపాడేందుకు నిద్రించే క్యాంపుల్లో దోమతెరలు సరఫరా చేయండి, పని ప్రదేశాల్లో పెద్ద ఎత్తున ఫాగింగ్ చేయండి అని ఆదేశించారు. అధికారులు, కార్మికుల భద్రతకు ఎన్ని నిధులు ఖర్చు చేసేందుకైనా మిగతా.. 2లో

# ఫోర్త్ సిటీ వెనుక కాంగ్రెస్ భూదందా

- వేల ఎకరాలను సేకరించి దోచుకునే కుట్ర
- ధరణిపై భూముల అన్యాక్రాంతంపై శ్వేత పత్రం విడుద చేయండి
- ధరణిపై వేసిన కమిటీ ఏం తేల్చింది?
- కేసీఆర్ కుటుంబ భూదోపిడీపై చర్యలేవి?
- కాంగ్రెస్‌కు హిందూ పండగలంటే అంత చులకనెందుకు?
- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది
- బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుంది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్....
- గుర్రంగూడలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బండి సంజయ్



హైదరాబాద్, మహానాడు:

కాంగ్రెస్ ప్రభుత్వం 'ఫోర్త్ సిటీ' పేరుతో చేసిన ప్రకటన వెనుక పెద్ద ఎత్తున భూదందా కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నేతలు వేల ఎకరాలను ముందుగానే సేకరించి... మిగతా.. 2లో

# రండి! దస్తగిరిలవ్వండి!! దర్జాగా తిరగండి!!!

(భోగాది వేంకట రాయుడు)

వైసీపీ అనే ఓ నడమంత్రపు గ్రూప్‌లో చేరి, ఐదేళ్ల పాటు... రాష్ట్రాన్ని గొడ్డలి తో ముక్కలు ముక్కలుగా నరికేసి, ఖీమాగా కొట్టేసిన "గొడ్డలి పార్టీ ప్రియులు "ఇప్పుడు... చెట్టుకొకరు, పుట్టకొకరుగా పరారై పోతున్నారు. మారు వేషాలు వేసుకుంటూ, సెల్ ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసేసుకుని, అండర్ గ్రౌండ్‌లకు వెళ్లిపోతున్నారు. కొందరైతే.... " చూడు పిన్నమ్మా.... పాడు పిల్లోళ్ళు.... "అనుకుంటూ "ఆ టైపు " వేషాలు వేసుకుని తిరుగుతున్నారని వినికిడి.

ఇన్ని బాధలెందుకు? "ప్రజా సేవకుల" ముసుగులో ఘోరాలు, నేరాలు, అరాచకాలు, రేపులు, మర్డర్లు, ఫోర్జరీ లు, భూకబ్జాలు, దోపిడీలు, దౌర్జన్యాలు చేసిన వారందరూ.. "దస్తగిరి"లై పోతే.... హ్యాపీగా (సిగ్గొదిలేసి అయినా) జనంలో తిరిగేయవచ్చు. తమ కోసం ఇప్పుడు వెదుకుతున్న పోలీసు వారే, వారికి రక్షణగా నిలబడతారు. ఈ అరాచకిష్టుల రేంజి, లెవెల్‌ను బట్టి సెక్యూరిటీ కూడా పెరుగుతుంది. అవసరాన్ని



బట్టి, పోలీస్ ఎస్కార్ట్ వాహనం కూడా పోలీసు వారు ఏర్పాటు చేస్తారు.

మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వవచ్చు. మంచి పబ్లిసిటీ వస్తుంది. కేస్ లు ఉండవు. వీలును బట్టి, వచ్చే ఎన్నికల్లో ఏదో ఒకపార్టీ అభ్యర్థిగానో, కుదరకపోతే... ఇండిపెండెంట్ గానో పోటీ చేయవచ్చు. మిగతా.. 2లో



సుప్రీంకోర్టు తీర్పు ఆర్టికల్ 341కి విరుద్ధం

3లో



లోకేశ్‌తో క్షమాపణలు చెప్పించిన పోలీసులు మారతారా?

4లో



సామాజిక న్యాయం.. భారతదేశంలో రిజర్వేషన్లు

3లో



జగనన్న కాలనీల్లో జగమంత అవినీతి

7లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 05, ఆగస్టు 2024







న్యూయార్క్ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

## పాపం.. 95 బ్యాచ్ ఎస్ఐలు!

(మొదటిపేజీ తరువాయి..)

మిగిలిపోయామని వారు వాపోతున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1993లో జరిగిన పోలీస్ సెలక్షన్స్‌లో ఎంపికైన 397 మంది 1995లో ఎస్ఐలుగా పోస్టింగులు పొందారు. ఆతర్వాత 2009లో వారందరూ సీఐలుగా ప్రమోషన్లు పొందారు.

ఇంతవరకు బాగానే ఉన్నా.. ఆ తర్వాతనుంచి ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ఈ బ్యాచ్ వారిని దురదృష్టం వెంటాడుతూ వస్తోంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఈ బ్యాచ్ లో సుమారు 200 మంది రాష్ట్రానికి మిగలగా. మిగిలినవారు తెలంగాణాకు వెళ్లిపోయారు. ఆతర్వాత రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న పరిణామాలు పోలీస్ శాఖలో ఈ బ్యాచ్ వారికి నిరాశనే మిగులుస్తున్నాయి.

రాష్ట్ర విభజన తర్వాత ప్రభుత్వం..ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును రెండేళ్లు పెంచడం, ఏ.ఆర్.లో ఉన్న చాలామంది కన్వెర్షన్ పేరిట భారీగా డిపార్టుమెంట్లో లూపైన్ల నుంచి వచ్చి, ప్రమోషన్లలో వీరికి పోటీగా తయారవ్వడంతో ఏం చేయలేకపోయారు.

2009లో ఎస్ఐగా ఉద్యోగాల్లో జాయిన్ అయినవారు కూడా, 2020-21 సమయంలో సీఐలుగా ప్రమోషన్లు పొందారు. దీంతో తమకన్నా 15 యేళ్ల జూనియర్లతో సమాన స్థాయిలోనే తాము ఉండిపోవడం, వీరిని మానసికంగా కుంగదీస్తోంది.

ఇదిలా ఉండగా, తమకు భారీగా జరుగుతున్న అన్యాయంపై కోర్టును ఆశ్రయిద్దామంటే..పై అధికారుల ఆగ్రహానికి ఎక్కడ గురవతామోననే భయంతో, వారు మనోవేదనకు గురవుతున్నారు. చాలామంది ఇప్పటికే రిటైర్మెంట్ కి దగ్గరగా ఉండటంతో, ఎక్కడ ప్రమోషన్ అనేది లేకుండా రిటైర్ అయిపోతామోననే అనుమానంతో ఆందోళన చెందుతున్నారు..

1995 బ్యాచ్ ఎస్ఐలు 2009లో సీఐలుగా ప్రమో షన్లు పొందారు..తర్వాత నుంచి వీరికి ఎటువంటి ప్రమోషన్లు లేకపోవడం వెనుక, ఏమైనా రాజకీయ కారణాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..రాష్ట్ర విభజన తర్వాత 2017లో తెలంగాణలో ఈ బ్యాచ్ కి చెందిన అధికారులకు డీఎస్పీలుగా ప్రమోషన్లు వచ్చాయి. ఆ తర్వాత కాలంలో వీరిలో చాలా మంది పైస్థాయి ప్రమోషన్లు పొందినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం, ఈ బ్యాచ్ అధికారులను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు.

కాగా, సీసీఎస్, మహిళా పోలీస్ స్టేషన్లకు డీఎస్పీ స్థాయి అధికారిని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నియమించాలని గతంలో జీవో జారీ అయి నప్పటికీ, ఆర్థిక శాఖ ఆమోదం లభించలేదని తెలుస్తోంది.అదే జరిగితే ఈ బ్యాచ్ అధికారులకు, కొంత మేరకైనా న్యాయం జరిగే అవకాశమున్నట్లు

తెలుస్తోంది. కనీసం కూటమి ప్రభుత్వమైనా పట్టించుకుని న్యాయం జరిగేలా చూడాలని 95 బ్యాచ్ అధికారులు కోరుతున్నారు.

## బలగం సినిమాకు ప్రతిష్టాత్మక ఫిలింఫేర్ అవార్డు

(మొదటిపేజీ తరువాయి..)

ఉత్తమ నటుడు: నాని (దసరా)
ఉత్తమ నటి: కీర్తి సురేష్ (దసరా)
ఉత్తమ తొలి చిత్ర దర్శకుడు: శ్రీకాంత్ ఓదెల (దసరా), శౌర్యూవ్ (హాయ్ నాన్న)
ఉత్తమ చిత్రం (క్రిటిక్స్): బేబి
ఉత్తమ నటుడు (క్రిటిక్స్): నవీన్ పోలిశెట్టి (మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి), ప్రకాశ్ రాజ్ (రంగమార్తాండ)
ఉత్తమ నటి (క్రిటిక్స్): వైష్ణవి చైతన్య (బేబి)
ఉత్తమ సహాయ నటుడు: రవితేజ (వాల్తేరు వీరయ్య), బ్రహ్మానందం (రంగమార్తాండ)
ఉత్తమ సహాయ నటి: రూపలక్ష్మి (బలగం)
ఉత్తమ సంగీత దర్శకుడు: విజయ్ బుల్గానిన్ (బేబి)
ఉత్తమ గేయ రచయిత: ఆనంత్ శ్రీరామ్ (బేబి -ఓ రెండు ప్రేమ మేఘాలిలా)
ఉత్తమ గాయకుడు: శ్రీరామచంద్ర (బేబి - ఓ రెండు ప్రేమ మేఘాలిలా)
ఉత్తమ గాయని: శ్వేత మోహన్ (సార్ - మాస్టారు మాస్టారు)
ఉత్తమ నృత్య దర్శకుడు: ప్రేమ్ రక్షిత్ (దసరా - ధూమ్ ధామ్ దోస్తాన్)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్: సత్యన్ సూరన్ (దసరా)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: కొల్ల అవినాష్ (దసరా)

## రండి! దస్తగిరిలవ్వండి!! దర్జాగా తిరగండి!!!

(మొదటిపేజీ తరువాయి..)

పులివెందుల దస్తగిరిని చూడండి. సాక్షాత్తు వైఎస్ రాజశేఖరరెడ్డి తమ్ముడైన వైఎస్ వివేకానంద రెడ్డిని తానే... గొడ్డలి తో కసకసా నరికేసినట్టు చెప్పాడు. అందుకోసం డబ్బులు తీసుకున్నట్టు చెప్పారు. వివేకా మర్డరర్ల గ్రూప్ లో (వీరికో వాట్సాప్ గ్రూప్ కూడా ఉన్నదేమో తెలియదు ) దస్తగిరి ని నెంబర్ 4గా సీబీఐ వారు గుర్తించారు.

(మన ఆంధ్ర పోలీసు వారికి పెద్ద వారి మర్డర్లు... గట్రా అంటే భయం. అందుకని, వాటి వైపు చూడరు. అందుకే, కోర్టు వారు... ఆంధ్ర పోలీసుల కష్టాన్ని దృష్టి లో పెట్టుకుని, సీబీఐ వారికి అప్పగించారు. అందుకే వివేకానంద రెడ్డి ది మర్డరు అని మనకు తెలిసింది. లేకపోతే, గుండెపోటే....!)

అయితే, దస్తగిరి మాత్రం "ఉన్నది ఉన్నట్టు సీబీఐ కి పూస గుచ్చినట్టు చెప్పేశాడు." కదిరి గొడ్డలితో నరికిన చెయ్యి నాదేగానీ, నరికించింది మాత్రం వేరే పరిశుద్ధుడు.... " అని సీబీఐ వారికి చెప్పేశాడు.

దానితో, " అప్రూవర్ "గా మారిపోయాడు.

ఇప్పుడు దస్తగిరిని సీబీఐ వారు, కొత్త అల్లుడి టైపు లో చూసుకుంటున్నారు. భవిష్యత్తులో ఏ ప్రజా ప్రతినిధో అయితే అయిపోవచ్చు. అంత మర్డరూ చేసిన దస్తగిరి....ఇప్పుడు ఆ కేసులో సాక్షి అయిపోయాడు.

ఆయనను, కడప ఎస్పీ వారు కంటికి రెప్పలా చూస ఁకోవాలి.

అదన్న మాట సంగతి.

అందువల్ల, ఐదేళ్ల పాటు, జనం పాలిట కీచకుల్లాగా.... బకాసురుల్లాగా.. హిడింబి, తాటకి ల్లాగ, కబంధు లాగా, నరకాసురుల్లాగా సామాజిక హింసకు పాల్పడినవారి కోసం....

పోలీసులు వెదకడం కాదు బీ వీరే పోలీసుల వెంట బడాలి.

" ఆ ఆరాచకాలు, దౌర్జన్యాలు, భూ కబ్జాలు, రేపులు, మర్డర్లు, ఫోర్జరీ లు, సమస్త ఘోరాలు, నేరాలూ చేసింది మేమే గానీ....బీ చేయించింది మాత్రం ఆ దుష్ట చతుష్టయం. నెల నెలా కప్పం కూడా కట్టాం. మీకు తెలుసు కదా! మీరూ తిన్నారు కదా! అందుకని మమ్మల్ని అప్రూవర్లుగా మార్చి, మమ్మల్ని సాక్షులుగా గుర్తించి.... కాపాడండి. పెళ్ళాలు, బిడ్డలు గలవాళ్ళం. కావాలంటే, ఏ మేజిస్ట్రేటు ముందు చెప్పమంటే.... ఆ మేజిస్ట్రేటు ముందు చెబుతాం " అంటూ

పోలీసులకు స్టేట్మెంటు ఇస్తే హ్యాపీగా ప్రస్తుతానికి ఒడ్డున పడవచ్చు. వరస కుదిరితే, కొత్త ప్రభుత్వానికీ మద్దతుదారులై పోవచ్చు. లేకపోతే, నిత్యం ఎవరో ఒకరు ఫిర్యాదు చేస్తుంటారు, పోలీసులు తిరుగుతుంటారు, వాళ్ళను తప్పించుకు.. తప్పించుకు తిరగాలి.

దొరికితే, ఓ రౌండ్ వేసు కుంటారు మరి వాళ్ళకూ కడుపు రగిలిపోతుంటుంది కదా ఇన్నాళ్ళు.. వెంట్రుక లాగా చూశారని.

అందుకే, దస్తగిరి లై పోతే, ఏ బాదరా బందీ ఉండదు.

అవతల, ఒక్కొక్కరి దగ్గరా నాలుగైదు గడ్డివాముల సైజు లో మేట వేసిన "డబ్బు వాములు " ఉన్నాయి. అందువల్ల వారికీ ఏమీకాదు.

ఇంకెందుకు ఆలస్యం!? జై దస్తగిరి అనక!?



భోగాది వేంకట రాయుడు

## మార్చికల్లా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో
# పూర్తి స్థాయిలో విద్యుత్

(మొదటిపేజీ తరువాయి..)

వెనుకాడ వద్దని తెలిపారు. అధికారులు, కార్మికులు స్థానికంగా నివసించేందుకు వేను వెంటనే క్వార్టర్ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని ఆదేశించారు.



స్థానికంగా నివసించేందుకు ఇబ్బందులు ఉన్నందున క్వార్టర్లు నిర్మించే వరకు మిర్యాలగూడ, దామరచర్ల నుంచి సిబ్బందిని తరలించేందుకు ప్రత్యేక బస్సులు అధికారులు సిబ్బందికి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నుంచి బూడిద తరలింపునకు తాళ్ల వీరప్పగూడెం, దామరచర్లకు నాలుగు వరుసల బైపాస్ రోడ్డు నిర్మాణం ప్రగతిపై వారంలోగా తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

ఆగస్టు మాసంలో తాను ప్లాంటును సందర్శించి, అధికారులు, సిబ్బందితో భేటీ అవుతానని తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి రోనాల్డ్ రాస్, జన్కో డైరెక్టర్లు అజయ్, సచ్చిదానందం, ytps చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య,ట్రాన్స్కో jmd శ్రీనివాస్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్త్ సిటీ వెనుక కాంగ్రెస్ భూదందా

(మొదటిపేజీ తరువాయి..)

రియల్ ఎస్టేట్ దందా చేస్తూ వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు సిద్ధమయ్యారని అన్నారు.

ధరణి పేరుతో దాదాపు రూ.2 లక్షల కోట్ల స్కాం జరిగిందన్నరు. దేశంలోనే అతిపెద్ద స్కాం ధరణి అని పేర్కొన్న బండి సంజయ్ కాంగ్రెస్ నేతలు కూడా బీఆర్ఎస్ బాటలో నడుస్తూ వేల కోట్ల ఆస్తులను దోచుకునేందుకు సిద్ధమైం దన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడలో బోనాల ఉత్సవాలకు హాజరైన బండి సంజయ్ కుమార్ చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్‌ఏమన్నారంటే... తెలంగాణ అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు... మా ఆడబిడ్డలం దరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు...బోనాల పండుగ వెనుక పెద్ద చరిత్ర ఉంది. బోనం పండుగకు సైంటిఫిక్ రీజన్ కూడా ఉంది. కానీ ఇంత పెద్ద పండుగకు ప్రభుత్వం నిధులి వ్వదు.హిందువుల పండుగలకు పైసలివ్వరు.సెక్యులరిజం పేరుతో ఒక మతానికే కొమ్ముకాస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తోంది. రంజాన్‌కు రూ.33 కోట్లు, హిందువులను చంపిన తబ్లిగీ జమాతే సంస్థకు 2 కోట్ల 40 లక్షలు విడుదల చేసిన కాంగ్రెస్ అదేదో ఘన కార్యంగా చెప్పుకోవడం సిగ్గు చేటు.

హిందువుల పండుగలంటే అంత చులకనా? బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ కూడా ఎంఐఎం పార్టీకి కొమ్ము కాస్తోంది. ఈ విషయంపై మాట్లాడితే నాపై మతతత్వ ముద్ర వేయాలని చూస్తున్నరు. ఇట్లనే వ్యవహరిస్తే బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టడం ఖాయం. ఎంఐఎం పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ నేతలు నట్టేట మునగడం ఖాయం.

15 నిమిషాలపాటు సమయమిస్తే హిందువులను నరికి చంపుతానన్న అక్బరుద్దీన్ ఒవైసీని తీసుకెళ్లి కొడంగల్ లో పోటీ చేయిస్తామని కాంగ్రెస్ నేతలు ప్రతిపాదించడం సిగ్గు చేటు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు ఆలోచించాలి. నిరంతరం బీజేపీని విమర్శించడం మానుకోవాలి. కేంద్రంతో సమన్వయంతో వ్యవహరించాలి. తెలంగాణ అభివృద్ధికి మేం పూర్తిగా సహకరిస్తాం. కలిసి కట్టుగా పనిచేసి నిధులు తీసుకొద్దాం. అంతే తప్ప ప్రధానమంత్రిని అదే పనిగా తిట్టడంవల్ల నష్టమే తప్ప లాభం లేదనే అంశాన్ని గుర్తుంచుకోవాలి.

మహేశ్వరంను ఫోర్త్ సిటీగా మారుస్తామనే సర్కార్ ప్రకటన వెనుక పెద్ద భూదందా నడుస్తోంది. కాంగ్రెస్ నేతలు వేల ఎకరాలను అగ్గువకు కొని ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నరు. బీఆర్ఎస్ మాదిరిగానే భూదందాతో వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు ఫోర్త్ సిటీ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. దీనివల్ల కాంగ్రెస్ నేతలకు తప్ప ప్రజలకు పెద్దగా ప్రయోజనం లేదు... పెద్ద ఎత్తున ఆస్తులు సంపాదించేందుకు భూదందాను తెరపైకి తేవడమే కాకుండా మహేశ్వరం కాంగ్రెస్ స్థానిక కాంగ్రెస్ నాయకుడికే భూములను సేకరించే బాధ్యతను అప్పగించారు.

రుణమాఫీ... ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. లక్ష లోపు రుణం తీసుకున్న రైతుల సంఖ్య గత ప్రభుత్వ హయాంలోనే 36 లక్షల మంది ఉంటే... లక్షన్నర లోపు రుణమాఫీ లబ్దిదారుల సంఖ్య 18 లక్షలు దాటకపోవడం విడ్డూరం. అంటే నూటికి 70 మంది రైతులకు ఇప్పటి వరకు రుణమాఫీ కాలే... ఒకవైపు బ్యాంకుల్లో వడ్డీలు పెరిగి, బయట చేసిన అప్పులు తీరక, పెట్టుబడికి పైసల్లేక రైతులు అల్లాడుతుంటే ఈ ప్రభుత్వం మాత్రం గొప్పలు చెబుతోంది.

రుణమాఫీతోపాటు 6 గ్యారంటీలను అమలు చేయకుండా దాటవేసేందుకు కాంగ్రెస్ నేతలకు ఏదో ఒక కొత్త అంశాన్ని తెరపైకి తీసుకురావడం, ప్రజల దృష్టిని మళ్లించడం అలవాటైపోయింది. రాబోయే స్థానిక సంస్థల్లో గెలిచేందుకు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలాడుతోందే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదు. రుణమాఫీ సహా 6 గ్యారంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులుసహా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని బీజేపీ పోరుబాటకు సిద్ధమవుతోంది. ఈ మేరకు కార్యచరణ రడీ అవుతోంది.

ధరణి పేరును భూమాతగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....భూమాతను భూమేతకు ఉపయోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో దేశంలోనే అతిపెద్ద స్కాం జరిగింది. తెలంగాణ ఏర్పడిన 2014 నాటికి రాష్ట్రంలో 24 లక్షల అసైన్డు భూములుంటే నేడు ఆ భూములు ఐదు లక్షలకు ఎలా తగ్గాయి. అసైన్డు భూములను, శిఖం భూములను, దేవాదయ, అటవీ, భూదాన భూములతోపాటు పేదల భూములను కూడా ధరణి పేరుతో బీఆర్ఎస్ లీడర్లు దండుకున్నరు. రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వివరాలేవి? వాటిని ఎందుకని రేవంత్ సర్కారు బయట పెట్టడం లేదు?

ఆ భూముల విలువ రెండు లక్షల కోట్ల రూపాయల వరకు ఉంటుంద. కేసిఆర్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ధరణిని అడ్డుపెట్టుకుని దోచుకున్నారని ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ నేతలు ఈ విషయంపై ఎందుకు విచారణ జరిపించడం లేదు? అధికారంలోకి రాగానే ధరణిపై ఐదుగురు సభ్యులతో వేసిన కమిటీ నివేదిక ఏది? ధరణి పేరుతో దోపిడీ చేసిన దోషులెవరో ఎందుకు తేల్చడం లేదు?

ధరణిపై వేసిన కమిటీ బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ నేతలు ఏ విధంగా దోచుకోవాలా? అనే అంశంపై రహస్య నివేదిక ఇచ్చినట్లుంది. అందుకే ఫోర్త్ సిటీ, భూమాత పేరుతో భూములను దోచుకునేందుకు కాంగ్రెస్ నేతలు ప్లాన్ చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే భవిష్యత్తులో గజం భూమి కూడా మిగిలే పరిస్థితి కన్పించడం లేదు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ధరణి భూముల అన్యాక్రాంతంపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

గ్రేటర్ హైదరాబాద్ శివారులోని 33 గ్రామపంచాయతీలు, 20 పురపాలక సంఘాలు, 8 కార్పొరేషన్లు, 61 పారిశ్రామిక వాడలు, కంటోన్మెంట్ బోర్డు.. వీటన్నింటినీ గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలనే ప్రతిపాదన అర్థం లేనిది. ప్రజలపై పన్నుల భారం మోపేందుకే విలీన కుట్ర చేస్తున్నారు.

15 ఏళ్ల కిందట హైదరాబాద్ శివారులోని విలీనమైన ప్రాంతాలు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదు. వాటిని అభివృద్ధి చేయకుండా, కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇతర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీలను విలీనం చేస్తామనడం అర్థం లేనిది. దీనిపై బీజేపీ నాయకత్వం చర్చించి తగిన కార్యాచరణను ప్రకటిస్తుంది.

## కూటమి కళ్లలో ట్రాన్స్‌పోర్టర్ల 'ఇసుక'

(మొదటిపేజీ తరువాయి..)

లేదు. గత ప్రభుత్వం కంటే వంద రూపాయలు ఎక్కువే ఉందన్న భావన స్థిరపడేందుకు కారణమవుతోంది.

నయాపైసా ఖర్చు లేకుండా, వినియోగదారులు 20 టన్నుల ఇసుక తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించారు. ఇసుక రేవుల నుంచి తవ్వి లోడింగ్ చేసేందుకు, కూలీలకు అయ్యే ఖర్చు కేవలం టన్నుకు 250 రూపాయలు మాత్రమే. ఈ ప్రక్రియలో ప్రభుత్వానికి ఎలాంటి సీవరేజీ లేదు. అంటే ఒక టన్ను ఇసుకకు అయ్యే ఖర్చు 5 వేలు అవుతుందన్నమాట. ట్రాన్సుపోర్టర్లు కిలోమీటరుకు 10 రూపాయల చొప్పున తీసుకున్నప్పటికీ, కేవలం 8 వేల రూపాయలు మాత్రమే అవుతుంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు జరుగుతున్నది భిన్నం.

ఉదాహరణకు అమరావతి నుంచి గుంటూరుకు దూరం 40 కిలోమీటర్లు. అంటే రానుపోను 80 కిలోమీటర్లన్నమాట. ఆ ప్రకారం 20 టన్నులకు 8 వేలరూపాయల ఖర్చవుతుంది. ఇసుక చార్జీ 5 వేలు-ట్రాన్సుపోర్టు 8 వేలు కలిపి.. 20 టన్నులకు 13వేలు అవుతున్నట్లు స్పష్టమవుతుంది.

కానీ ఇప్పుడు అందుకు భిన్నంగా ధర రెట్టింపవుతోంది. అంటే 17 వేలరూపాయలవరకు అవుతున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. ఆ ప్రకారంగా టన్ను ఇసుక 750 రూపాయలు పైగా ఖర్చు అవుతోందన్నమాట. ఇదే ఇసుక.. జగన్ హయాంలో, ఎన్నికల ముందు ఏడాదిలో 650 రూపాయలు ఉండేదని వినియోగదారులు చెబుతున్నారు.

అయితే ఈ ప్రభుత్వ హయాంలో ఈ రేటు ఎందుకు పెరిగింది? దానికి కారణం ఎవరన్న అంశంపై 'మహానాడు' క్షేత్ర స్థాయి పరిశీలన చేసింది. ఆ సందర్భంలో అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.


ఓవర్ లోడింగ్ నిబంధనల పేరుతో, 20 టన్నులకు పరిమితం చేయడమే దీనికి ప్రధాన కారణమని అటు వినియోగదారులు, ఇటు భవన నిర్మాణ దారులు చెబుతున్నారు. గత సర్కారులో 35 నుంచి 50 టన్నుల వరకూ ఇసుక లోడింగ్ జరిగేది. ఆ క్రమంలో కింది నుంచి పైస్థాయి వరకూ 10 వేల రూపాయల ముడుపులతో నిబంధనలు గాలికొదిలి, ఇసుక రవాణా విశృంఖలంగా జరిగేది. ఆ ప్రకారం చూస్తే వినియోగదారుల కోణంలో చూస్తే.. తమకు టన్నుకు వందరూపాయలు ఆదా అయిందని వినయోగదారులు, బిల్డర్లు చెబుతున్నారు.

ఈ క్రమంలో కూటమి సర్కారు ప్రజలకు మేలు చేయాలన్న సదాశయంతో అమలుచేస్తున్న ఉచిత ఇసుక పాలసి.. ట్రాన్సుపోర్టర్ల అత్యాశ-దోపిడీతో నిరుపయోగంగా మారింది. పైగా ఇది 'ఇప్పటి ప్రభుత్వం కంటే అప్పటి ప్రభుత్వంలోనే ధర తక్కువ' అన్న భావన స్థిరపడే పరిస్థితి, క్షేత్రస్థాయిలో కనిపిస్తోంది.

ఫలితంగా.. ఉచిత ఇసుక ఇచ్చారంటూ ప్రజలు చంద్రబాబు ఫొటోలకు పాలాభిషేకం చేసిన ఆనందం, ఎక్కువకాలం నిలవకపోవడం నిరాశపరుస్తోంది.

ట్రాన్సుపోర్టర్ల దోపిడీకి కూటమి సర్కారు, ప్రజల్లో అప్రతిష్ఠపాలవ దం టీడీపీ శ్రేణులను అసంతృప్తికి గురిచేస్తోంది. పోలీసు-రవాణా-మైనింగ్ శాఖల మధ్య సమన్వయం లోపించడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు.

ఇది వైసీపీకి వరంగా పరిణమించింది. ట్రాన్సుపోర్టర్ల దోపిడీని ఆధారం చే సుకుని.. ఉచిత ఇసుక అమలు జరగడం లేదని, 'గతంలో కంటే ఎక్కువ వసూలు చేస్తూ ఉచిత ఇసుక అంటే ఎలా' అని విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ప్రజాప్రతినిధులు-అధికారుల మధ్య సమన్వయలోపంతో అనేకచోట్ల ఇసుక రీచ్‌లు



ప్రారంభం కాలేదు. దానితో దూరం పెరగడం ట్రాన్సుపోర్టర్లకు వర ం-వినియోగదారులకు శాపంగా మారింది. ఈ నేపథ్యంలో ట్రాన్సుపోర్టుపై ఉక్కుపాదం మోపి, ధరలు నియంత్రించకపోతే.. ప్రభుత్వానికి ఉచితంగా ఇసుక ఇస్తుందన్న మంచిపేరు బదులు, గత ప్రభుత్వంలోనే ఇసుక విధానం బాగుందన్న అభిప్రాయం స్థిరపడే ప్రమాదం లేకపోలేదని, కూటమి నేతలు హెచ్చరిస్తున్నారు. ట్రాన్స్‌పోర్టర్ల దోపిడీకి తెరదించడమే దీనికి ఏకైక పరిష్కారమంటున్నారు.




# రైతుల పక్షం ఉంటామని భరోసా ఇవ్వండి

- బీజేపీ నేతలకు పార్టీ జాతీయ సంఘటనా మంత్రి సంతోష్‌జీ సూచన

**హైదరాబాద్,మహానాడు:**

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సహాయ హెల్ప్‌లైన్‌ను నేడు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థగత) సంతోష్ జి సందర్శించారు.

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రానికి రుణమాఫీ కానీ రైతులు ఫోన్ చేసి, తమకు సహాయం అందించాల్సిందిగా వేలాదిగా ఫోన్లు వస్తున్నాయి. రైతుల కోసం భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన ఉండి పోరాటం చేస్తుంది.

ఈ సందర్భంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సంతోష్ జి మాట్లాడుతూ.. సహాయ కేంద్రంలో ప్రజల నుండి వస్తున్న విజ్ఞప్తులకు సమాధానం వారికి మనోధైర్యం కలిగించేలా ఉండాలని, సమాధానం విజ్ఞతతో రైతులకు సంతృప్తికరంగా ఉండాలని కోరారు. రైతులకు రుణమాఫీ అయ్యేలా.. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి, పార్టీ తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నామని రైతులకు విడమర్చి వివరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసాన్ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , దుగ్యాల ప్రదీప్ కుమార్, బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు ఆర్టికల్ 341కి విరుద్ధం

- సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లకు భంగం
- 8,9,10 తేదీలలో ఢిల్లీలో నిరసన
- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య

**హైదరాబాద్,మహానాడు:**

సుప్రీం కోర్టు ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లపై నిన్న ఇచ్చిన తీర్పు ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లకు భంగం కలిగించే ఆర్టికల్ 341 కి విరుద్ధంగా రాజకీయ ప్రమేయం ఉండేలా ఉందని, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉందని న్యాయనిపుణులతో చర్చించిన అనంతరం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య పేర్కొన్నారు.

సామాజిక వివక్ష కారణంగా ఏర్పరిచిన రిజర్వేషన్లను ఆర్థిక ప్రాతిపదికన ఎలా విడగొడతారని, బిజెపి ప్రభుత్వం దేశం లోని దళిత ఆదివాసీ సమాజాన్ని అస్థిరపరిచే చర్యలకు పూనుకున్నదని.. దీనిని దళిత ఆదివాసీ సమాజం తో పాటు ప్రజాస్వామిక వాదులు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ నెల 8,9,10 తేదీ లలో ఢిల్లీలో నిరసన చేపడతామని, అనంతరం మాల మహానాడు ఆధ్వర్యంలో దేశంలోని వర్గీకరణను వ్యతిరేకించే పార్టీలను, వివిధ సంఘాలను ఏకీకృతం చేసి పోరాడుతామని అన్నారు.

రిజర్వేషన్లలో వర్గీకరణ మళ్ళీ సూక్ష్మ వర్గీకరణకు దారి తీస్తుందని, తద్వారా రిజర్వేషన్లకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని చెన్నయ్య పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ కోర్టు తీర్పు వెలువడగానే కోర్టుకు ధన్యవాదాలు తెలుపకుండా, ప్రధాని మోడీ,హోం మంత్రి అమిత్ షా గార్లకు కృతజ్ఞతలు



తెలుపటం తోనే, తీర్పుపై వారి ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చని చెన్నయ్య పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనాభా లెక్కలు లేకుండా, ఎకనామిక్ స్టేటస్ తెలుసుకోకుండానే రాత్రికి రాత్రే వర్గీకరణ చేస్తామన్నట్టుగా మాట్లాడుతున్నారని.. మాల కులాల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు విద్యార్థులు మేధావులతో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని చెన్నయ్య పేర్కొన్నారు

ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్ రావు, మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ గోపోజు రమేష్,మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బైండ్ల శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాలూక రాజేష్, మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ గోకుల్ కళ్యాణ్, మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మరిపల్లి శ్రీకాంత్, మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ కమల్,మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి జంగం గణేష్,మాల మహానాడు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదర్శ్,అనిల్ కుమార్, మన్నె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 20 ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌ల

# నిర్మాణం వెంటనే ప్రారంభించాలి

- అన్ని నిర్మాణాలు పూర్తయ్యే వరకు ప్రతి వారం సమీక్ష సమావేశం
- అంబేద్కర్ నాలెడ్జ్ కోచింగ్ సెంటర్ల నిర్మాణంలో వేగం పెంచాలి
- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,మహానాడు:**

రాష్ట్రంలో ఇప్పటికే స్థలం అందుబాటులోకి వచ్చిన 20 ప్రాంతాల్లో వెంటనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ ల నిర్మాణం ప్రారంభించాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన విద్యాశాఖ, ఆర్ అండ్ బి, ప్రైవేటు నిర్మాణ సంస్థ తదితరులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ల, లేఅవుట్, నిర్మాణ డిజైన్లు, వసతులు, బడ్జెట్ దగ్గర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

మొదటి దశలో ప్రారంభిస్తున్న 20 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం వచ్చే ఏడాది జూన్ కల్లా పూర్తి కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ అంశంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు నిర్మాణ సంస్థకు పలు సూచనలు చేశారు. గతంలో చేసిన సూచనలు ఏ మేరకు అమలు చేశారో ఫ్రీ కాస్ట్ నిర్మాణ సంస్థ నిర్వాహకులను విచారించారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం కోసం ఇప్పటివరకు వచ్చిన స్థలాలకు సంబంధించిన వివరాలను విద్యాశాఖ అధికారులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు మొత్తం 37 ప్రాంతాల్లో 49 పాఠశాలల నిర్మాణానికి సంబంధించిన స్థలాల వివరాలు వచ్చినట్టు విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం వివరించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంలో వేగం పెంచడానికి ప్రతివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ లో ఒకటి పూట వెలుతురు, కబడ్డీ వంటి క్రీడలకు అనువైన స్థలం, పార్కులు వంటి వాటి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ లకు త్రిబుల్ బెడ్ రూమ్, ఇతర



సిబ్బందికి డబుల్ బెడ్ రూమ్, ఉన్నత విద్యాశాఖ అధికారులు పర్యటనకు వచ్చిన క్రమంలో బస చేసేందుకు సౌకర్యంగా నిర్మాణాలు ఉండాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో వేగం పెంచేందుకు కమిటీలోని సభ్యులకు అని విభజన చేయాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో స్పోర్ట్స్ పీరియడ్ తప్పకుండా నిర్వహించాలని, ఆగస్టు 15, రిపబ్లిక్ డే సందర్భాల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు, ఇతర ప్రోత్సాహ కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న అంబేద్కర్ నాలెడ్జ్ కోచింగ్ సెంటర్స్ నిర్మాణం పనులు త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు.

ఈ భవనాలకు అవసరమైన స్థలం, నిర్మాణ వ్యయం పైన సమీక్షించారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో నిర్మిస్తున్న నాలెడ్జ్ సెంటర్లను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్మించాలని ఫలితంగా స్థానిక కళాశాల విద్యార్థులు సైతం వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం చేశారు.

సమావేశంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మహాత్మ జ్యోతిబాపూలే సెక్రెటరీ సైదులు, ఎస్టి, ఎస్సీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సెక్రటరీ సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

3

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 05, ఆగస్టు 2024

# జగన్ ఒక సైతాన్

- కేసులు , కాసులు అన్నీ బయటకి తీసుకొస్తాం
- రాష్ట్రానికి ఇచ్చే 142 పథకాలను జగన్ పక్క దారి పట్టించారు
- వైసీపీ చేసిన అవినీతి కి జైల్లు కూడా సరిపోవు.
- రాష్ట్రానికి ఇస్తున్న నిధులు చూసి వైసీపీ వారు ఏడుస్తున్నారు.
- జమ్మలమడుగు ఎమ్మెల్యే,, అసెంబ్లీలో బీజేపీ విప్ ఆదినారాయణ రెడ్డి



**విజయవాడ,మహానాడు:**

వెర్రి కుక్కల మాదిరి వైసీపీ వారు ఢిల్లీలో రకరకాలుగా పిచ్చి కూతలు కూస్తున్నారు. గత ప్రభుత్వం పాలకులు ఇష్టం వచ్చినట్టు అప్పులు చేశారు. అందుకే వాటిపై మేము శ్వేత పత్రాలు విడుదల చేసాము. మేము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్స్ దారులకి ఠంచనుగా డబ్బు ఇచ్చాము.

గత పాలనలో జగన్, వారి ఎమ్మెల్యేలు లక్షల కోట్ల రూపాయలు తినేశారు. అభివృద్ధికి గుండు కొట్టారు. ఈసారి రాబోయే ఎన్నికల్లో జగన్ పార్టీ కి గుండు సున్నా నే వస్తుంది.జగన్ తో సహా ఓడించి పిచ్చి కొట్టుడు కొట్టి పంపిస్తాం. కేంద్రంలో ప్రధానిగా మోదీ మూడోవసారి గెలవటం ప్రజలు నమ్మకంరాష్ట్రంలో కాంగ్రెస్ సున్నా ఎలా అయిందో అలాగే వైసీపీ కూడా రాబోయే ఎన్నికల్లో సున్నా అవబోతుంది.

మోదీ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి అవుతుంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్న విజన్‌తో అభివృద్ధి సాధ్యం అవుతుంది. దశల వారిగా పోలవరం పూర్తి అవుతుంది. పీఎం ఆవాస్ యోజన కింద ప్రతి ఒక్క లబ్ధి దారులకి ఇళ్ళు కేటాయింపులు జరుగుతాయి. అవియేషన్ మంత్రిగా ఉన్న రామ్మోహనయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎయిర్‌పోర్ట్‌లపై దృష్టి పెట్టారు..

వైజాగ్ స్టీల్,రవాణా, సీ ప్లాంట్లు, ఇండస్ట్రియల్ క్యారిడార్స్, ఉపాధి అంశాలు ఇలా అన్ని విధాలుగా రాష్ట్రం అభివృద్ధి దిశగా వెళ్తుంది.గత ప్రభుత్వంలో అవినీతి చేసిన వారిపై ఉక్కుపాదం మోపుతాం. పెద్దిరెడ్డితో సహా అందరు అవినీతి పరుల ఆట తేలుస్తాం. వీరి చేసిన అవినీతికి జైల్లు కూడా సరిపోవు..

కోడి కత్తి కేసు కూడా త్వరలోనే కొలిక్కి వస్తుంది. జగన్ ఒక సైతాన్ లాంటివాడు. రాష్ట్ర ప్రగతి జరగాలి.గత పాలన లో రాయలసీమ ప్రాజెక్ట్ లన్నిటికీ గండి కొట్టారు. కేంద్రం రాష్ట్రానికి ఇస్తున్న నిధులు చూసి వైసీపీ వారు ఏడుస్తున్నారు.కూటమి ఆధ్వర్యంలో అన్ని స్కీం లు జరుగుతాయి. కేంద్రం రాష్ట్రానికి ఇచ్చే 142 పథకాలను జగన్ పక్క దారి పట్టించారు. ఆ నిధులన్నీ జగన్ మాయం చేశారు..

ఎస్సీ, ఎస్టీ,బీసీ సబ్ ప్లాన్‌కి వచ్చే నిధులు వస్తాయి. అంబటి రాంబాబు, రోజా, నాని లు అందరు పోయారు.పులివెందుల లోనే కోట్ల రూపాయలు అప్పు పెట్టి వెళ్ళిపోయాడు. అందుకే పులివెందులలో కూడా ఎవరు జగన్‌ని నమ్మే పరిస్థితిలో లేరు. బీజేపీ కూటమికి లోక్ సభలో, రాజ్య సభలో స్పష్టమైన మెజారిటీ ఉంది. జగన్ ఏదో పిచ్చి మాయలో ఉన్నాడు.కేసులు, కాసులు అన్నీ బయటకి తీసుకొస్తాము.

# శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో హుండీ చోరీ

- గతంలో కూడా పలుసార్లు ఆలయంలో చోరీలు
- సీసీ కెమెరాలు పర్యవేక్షణ లోపం

**చంద్రగిరి,మహానాడు:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజక వర్గం పాకాల మండలం దామలచెరువు శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో రాత్రి హుండీ చోరీ జరిగింది.గతంలో కూడా పలుసార్లు ఆలయంలో చోరీలు జరిగాయి,సీసీ కెమెరాలు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ చోరీలు జరుగుతున్నా యని స్థానికులు పేర్కొన్నారు. గత నెలలోనే ఆలయ హుండీ లెక్కింపు జరిగిందని అన్నారు. సుమారు 5000 నుండి 7000 రూపాయల వరకు ఉండొచ్చని ఆలయ సిబ్బంది తెలిపారు. స్థానిక పాకాల పోలీసులు సంఘట నానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు




## లోకేశ్‌తో క్షమాపణలు చెప్పించిన

# పోలీసులు మారతారా?

రాజకీయాలు మారుతున్నాయి. కొంత సున్నితత్వాన్ని సంతరించుకొంటున్నాయి. అవును. "సీఎం చంద్రబాబు మడకశిర రావడం సంతోషకరం. ప్రభుత్వ కార్యక్రమాన్ని బలవంతపు తరలింపు లేకుండా సాదాసీదాగా సభను నిర్వ హించడం హర్షణీయం. ఏ ప్రభుత్వ కార్యక్రమమైనా భవిష్యత్తులో ఇదే తరహాలో కొనసాగిస్తే మంచిదని నా అభిప్రాయం" అంటూ సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి స్పందించారు.

డ్వాక్రా సంఘాలకు చెప్పి జనాన్ని తరలించి చంద్రబాబును మెప్పించాలని హెచ్చరిస్తూ వెంటపడే పని మెప్మా సంఘాలకు, వాలంటీర్లకు లేదు. పార్టీ నాయకులకు వర్తమానం పంపి బుడ్డీలు, బిర్యానీలు ఇచ్చైనా సరే జనాన్ని తరలించాలి అని చెప్పే పని లేదు. చెట్లు కొట్టేయడాలు లేవు. జనం వస్తే సభ అయ్యే వరకు కదలకుండా.. కందకాలు త్రవ్వే జేసీబీలు లేవు.

ఇన్ని జరుగుతున్నా పోలీసులు ఇంకా జగన్ సిఎం అనుకొంటున్నారు.. ఇంకా ప్రభుత్వం మారిన విషయం జీర్ణం చేసుకోలేకపోతున్నారో.. ఏమో. జగన్ సిఎం అయిన కొత్తలో ఆయన, అప్పటి ఆయన మంత్రులు, ఆయన ప్రజాప్రతినిధులు కూడా ఆరు నెలలు అయినా చంద్రబాబు సిఎం అంటూ అసెంబ్లీలో సంభోధిస్తూ.. నాలుక కరచుకొనేవారు.

కానీ సున్నితమైన మనసుతో ఆలోచించి లోకేశ్,. మమ్మల్ని మన్నించండి కామ్రేడ్ అంటూ ట్వీట్ చేశారు. చంద్రబాబు మడకశిర నియోజకవర్గం పర్యటన సందర్భంగా ఆప్రాంత సీపీఐ/సీపీఎం నేతలను పోలీసులు అరెస్టు చేయడం పట్ల మన్నింపును కోరాడు.

గృహ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులకు మా కూటమి ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకం. గత ఐదేళ్ల పరదాల ప్రభుత్వం పోయినా ఇంకా కొంతమంది పోలీసుల తీరు మారలేదు. ఇలాంటి అప్రజాస్వామిక అరెస్టులను పునరావృతం కానివ్వం. ప్రజాపక్షమై ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు.. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కులను కాపాడతాం. ఇకపై ప్రతి పక్షాలు, ప్రజా సంఘాల ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాల ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని



పోలీస్ అధికారులను కోరుతున్నా అని, ఆయన పదే పదే చెబుతున్నా కూడా.. అలవాటులో పొరబాటుగా పోలీసులు అదే పని చేస్తున్నారు.

మారుతున్న రాజకీయం మంచి పరిణామం. పోలీసులు కూడా ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల పట్ల సహృదయ భావంతో కొంచం సున్నితంగా మెలగాలి. అతి చేస్తే.. కఠినంగా వుండడంలో తప్పులేదు. కుక్కరు విజిలు నుండి సౌండ్ రాకుండా మూసేస్తే.. పదకొండుతో పేలిపోయాడు జగన్. ప్రతిపక్ష హోదాతో కూడా గుర్తుపట్టకుండా.

ఎవరైనా మనుషులే.. సమస్యలు తీర్చడానికే ప్రభుత్వాలు/పాలకులు. సమస్యలు అంటే చంద్రబాబైనా.. లోకేశైనా.. పారిపోరు జగన్ లెక్కన. సమస్యను వదిలేసి పారిపోతే.. సమస్య అలాగే వుండిపోతుంది. ఏ సమస్యకైనా పరిష్కారం వుంటుంది అని సానుకూల మనసుతో ఆలోచించే సున్నిత హృదయులు. కాబట్టే కాపుల రిజర్వేషన్ పోరాటాన్ని అప్పట్లో గెలిపించారు. ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని నిన్న రాజ్యాంగ ధర్మాసనం వద్ద పరీక్షలో గెలిపించారు. దశాబ్దాలు అయినా వెంటాడుతాయి సమస్యలు అనడానికి ఆ రెండూ ఉదాహరణలు.. దయచేసి మరోసారి నాయకులతో క్షమాపణలు చెప్పించకండి.

4
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 05, ఆగస్టు 2024

# నా మాట చెల్లలేదు..ఆవేదనగా ఉంది

- టీటీడీ లెటర్లు కూడా ఇప్పించలేని దుస్థితిలో ఉన్నా
- 37 కేసులు టిడిపి పార్టీ కోసమే నేను పెట్టించుకున్నా
- ఎమ్మెల్యే పదవి ఉంటేనే ఏమైనా మాట చెల్లుతుందని ఎన్నికల్లో తెలుసుకున్నా
- చచ్చిపోయే వరకు టిడిపిలోనే ఉంటా
- పదవి లేక పోవడంతో నమ్ముకున్న వారికి ఏమీ చేయలేక పోతున్నా
- ఎమ్మెల్యే ఎవరిని అడిగితే వారిని సీఐ లుగా నియమించారు
- మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆవేదన

**విజయవాడ,మహానాడు:**
మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుద్దా వెంకన్న కీలక వ్యాఖ్యలు చేశారు. పదవి లేక పోవడంతో ప్రజలకు, నన్ను నమ్ముకున్న వారికి ఏమీ చేయలేక పోతున్నా అని అన్నారు. సీఐ ల ట్రాన్ఫర్స్ విషయంలో ఎమ్మెల్యేల మాట నెగ్గిందని, ఎమ్మెల్యే ఎవరిని అడిగితే వారిని సీఐ లుగా నియమించారన్నారు.

నా మాట చెల్లలేదు. ఆవేదనగా ఉందని ఆయన వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నేను ఇతరుల మీద ఆధారపడ్డాను అని ఆయన అన్నారు. ఇంకా నన్ను నమ్ముకున్న వారికి నేనేమీ చేస్తాను. నన్ను కార్యకర్తలు క్షమించాలని, 2024 ఎన్నికల సందర్భంలో రక్తంతో చంద్రబాబు నాయుడు చిత్ర పటం కాళ్ళు కడిగానన్నారు.

అంతేకాకుండా..'నాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోయినా బాధపడలేదు, చంద్ర బాబు నాయుడు ఇంటి మీదకు జోగి రమేష్ వెళితే నేను వెళ్లి అడ్డుకుని నిలబడ్డా. ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యేలు ఎవరు అప్పుడు వచ్చారో చెప్పాలి. ఐదేళ్ల వైసీపీ దుర్మార్గపు పాలనలో అనేక పోరాటాలు చేశా. వల్లభనేని వంశీ, కొడాలి నాని, పేర్ని నాని, విజయ్ సాయి రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ మాట్లాడా.

నా మీద మొత్తం 37 కేసులు పెట్టారు. 37 కేసులు టిడిపి పార్టీ కోసమే నేను పెట్టించుకున్న. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాకు న్యాయం జరగలేదని భావిస్తున్నా.. ఈ మాట ఆవేదనతోనే చెబుతున్న తప్ప వ్యతిరేకతతో కాదు. గత



ఎన్నికల్లో ఎంతోమంది పోరాటం చేసి, ఎదురు తిరిగి టిడిపిలో టికెట్లు పొందారు. నాకు టికెట్ ఇవ్వకపోయినా ఏమాత్రం నిరుత్సాహపడకుండా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశా. అయితే ఎమ్మెల్యే పదవి ఉంటేనే ఏమైనా మాట చెల్లుతుందని 2024 ఎన్నికల్లో తెలుసుకున్నా.

నా కార్యకర్తలకు టీటీడీ లెటర్లు కూడా ఇప్పించలేని దుస్థితిలో నేను ఉన్న. 2029 ఎన్నికల్లో పోరాటం చేసి అయినా టిడిపి ఎమ్మెల్యే టిక్కెట్టు సాధిస్తా.. ఎమ్మెల్యేగా గెలుస్తా. నేను చచ్చిపోయే వరకు టిడిపిలోనే ఉంటా. ఎంపీ కేసినేని చిన్ని మూడుసార్లు ఎంపీగా గెలవడం ఖాయం. కేశినేని నాని లాగా కేశినేని చిన్ని మాటల మనిషి కాదు.. చేతల మనిషి. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అనేక బాధ్యతలు చంద్రబాబు నాయుడు కేశినేని చిన్ని పై పెట్టారంటే ఆయన సమర్థత ఏమిటో అర్థమవుతుంది. నా ఆవేదనను కేశినేని చిన్ని టిడిపి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలి. ' అని బుద్ధా వెంకన్న అన్నారు.



# అవకాశం ఉన్న ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలి

- ప్రతి మూడు నెలలకు ప్రజావాణిపై ప్రణాళిక శాఖ సమీక్ష సమావేశం నిర్వహిస్తుంది
- ప్రభుత్వ పాలసీల్లో మార్పులు చేయాల్సి ఉంటే రాతపూర్వకంగా నివేదిక ఇవ్వండి
- ప్రజావాణి సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, మహానాడు:**
ప్రజావాణి ద్వారా పరిష్కరించడానికి అవకాశం ఉన్న ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి తో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజావాణి పనితీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విధానాల్లో ఏవైనా మార్పులు చేయాలని ప్రజావాణి అధికారులు భావిస్తే వాటిని రాతపూర్వకంగా ప్రభుత్వానికి నివేదించాలని తెలిపారు. ఇందులో సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలి పారు. ప్రజావాణికి వస్తున్న ఫిర్యాదులు, అవి పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, వివిధ ప్రభుత్వ శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం సందర్భంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు స్పందిస్తున్న తీరును అధికారులను విచారించారు. ఫిర్యాదుగారు తన సమస్య పరిష్కారం ఎంత వరకు వచ్చిందో తెలుసుకునేందుకు ఏ రకమైన వ్యవస్థ ప్రజావాణి లో ఉన్న అంశంపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు. ఫిర్యాదు మొదట దరఖాస్తు చేసుకున్న సందర్భంలో ఎస్ఎంఎస్ పంపిస్తామని, సమస్య పరిష్కారం అయిన తర్వాత చివరగా మరొక ఎస్ఎంఎస్ మొబైల్‌కు పంపిస్తామని ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్ సమావేశంలో వివరించారు.

ఫిర్యాదు పరిష్కారం ఏ దశకు చేరిందనే అంశం తెలుసుకునే వ్యవస్థ ప్రస్తుతం లేదని ఆ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ధరణి కి సంబంధించిన ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో వస్తున్నట్టు నోడల్ అధికారి దివ్య దేవరాజన్ సమావేశంలో వివరించగా, రేషన్ కార్డులకు సంబంధించి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసింది.. త్వరలో నిర్ణయం తీసుకొని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

రేషన్ తీసుకునేందుకు, సంక్షేమ పథకాలు పొందేందుకు వేరువేరుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వంలో చర్చ జరుగుతుందని త్వరలోనే నిర్ణయం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త పెన్షన్లను సైతం



త్వరలో మంజూరు చేసే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇస్తే ప్రయోజనం లేదు వారికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది, అందుకు అవసరమైతే ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

అన్ని ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ డెస్క్‌లను బలోపేతం చేసేలా చర్యలు చేపడితే సీఎంఆర్ఎఫ్ కు సంబంధించి ఫిర్యాదులు తగ్గిపోతాయని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. జీరో విద్యుత్ బిల్లు దరఖాస్తులు తీసుకునే మండల స్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. బీహార్ తో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ పద్ధతులు అవలంబిస్తున్నాయో అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు విజయవంతంగా పూర్తిచేసిన కొన్ని కేసుల గురించి సమావేశంలో నోడల్ అధికారి దివ్య దేవరాజన్ వివరించారు. తన వ్యవసాయ భూమిలో విద్యుత్ వైర్లు వేలాడుతున్న విషయాన్ని మహబూబ్నగర్‌కు చెందిన రైతు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా స్థానిక విద్యుత్ అధికారులు రెండు రోజుల్లోనే పరిష్కరించడం.. ఆనందంగా స్పందిస్తూ అధికారులను అభినందిస్తూ ఆ రైతు అధికారులకు లేఖ రాసిన విషయాన్ని సమావేశంలో వివరించారు.

ప్రజావాణి విభాగంలో పనిచేసేందుకు పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని నోడల్ అధికారి దివ్య కోరగా డిప్యూటీ సీఎం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చర్చిల్ రాజనీతిజ్ఞుడా?..హవ్వ!

- నాటి బెంగాల్ కరువు.. ఓ పరిశీలన

అది అర్ధరాత్రి సమయం. 1944 సం. కావచ్చు, కలకత్తా దండం విమానాశ్రయంలో అమెరికా నుంచి ఓ విమానం రన్ వే మీద లాండయింది. అందులో నుంచి ఓ అమెరికన్ దిగి, నెమ్మదిగా విమానాశ్రయం వెలుపలికి వచ్చాడు. ఆయనే హొవర్డుఫాస్టు. విశ్వ విఖ్యాత "స్పార్టకస్"నవలా రచయిత. ఆయనను తీసుకొని వెళ్ళడానికి, కలకత్తా ప్రెస్ క్లబ్ మెంబరు

జర్నలిస్టు ఒకరు ఫాస్టును కలిశాడు.

నగరంలోకి వెళ్ళడానికి ఆ వ్యక్తి ఓ రిక్షావాలాను పిలిచాడు.

అది మనుషులు లాగే రిక్షా.

ఆ రిక్షాలో ఎక్కడానికి ఫాస్టు నిరాకరించాడు. ఓ మనిషిని

మరో మనిషి రిక్షాలో ఎక్కించుకొని లాగడం అప్రజాస్వామికమని వాదించాడు. జర్నలిస్టు నవ్వి, ఇది బ్రిటీషు ఇండియా, మేము భయానకమైన కరువులో ఉన్నాం. మీరు ఈ రిక్షాలో ఎక్కి, ఒకటో-రెండో డాలర్లు ఇస్తే

ఆ రిక్షావాడు నాలుగు రోజులు

తిండి తింటాడు! మీరు మానవ విలువలనీ

ప్రజాస్వామ్యమనీ, వాదించి రిక్షా ఎక్కకపోతే రిక్షావాలా ఆకలితో ఛస్తాడని హెచ్చరించారు!

దీనితో ఫాస్టు తన అభ్యంతరాలు పక్కన పెట్టి, రిక్షాలో ఎక్కి ప్రయాణమయ్యాడు. దోవలో అక్కడక్కడ, వీధులలోకి వెళ్ళకుండా అడ్డంగా తాళ్ళుకట్టి ఉండడం చూసి,

అవేంటని జర్నలిస్టు మిత్రుడిని అడిగాడు!

అవి "స్లీపింగ్ బజారులు"అని సమాధానమిచ్చాడు. స్లీపింగ్ బజారులేమిటని ఫాస్టు అడిగాడు. బెంగాలు కరువుతో అల్లాడుతోందనీ, బెంగాలు శవాలదిబ్బగా మారిందనీ, రోజూ కలకత్తా నగరంలోకి, వేలమంది తిండిలేని అభాగ్యులు, వరదలా వచ్చి పడుతున్నారనీ, పగలల్లా వీధుల్లో తిరిగి బోరునీళ్ళతో కడుపు నింపుకొని రద్దీలేని వీధుల్లోనో, ఫుట్ పాతుల మీదో పడుకొంటారనీ, నిద్రలోనే అనేకమంది మరణిస్తుంటారనీ, వీరి బాధ చూసిన కలకత్తా మునిసిపల్ కార్పొరేషన్ వీరి నిద్రకోసం, కొన్ని వీధులుకేటాయించి అందులో వాహనాలు ప్రవేశించకుండా అడ్డంగా

తాళ్ళుకట్టేరనీ, అవే- స్లీపింగ్ బజారులు" అనీ ఫాస్టుకు వివరించేడు.

ఉదయం మునిసిపల్ ట్రాక్టర్లు వచ్చి శవాలను నగరం వెలుపలకు తరలిస్తాయని చెప్పేడు.

ఫాస్టు జర్నలిస్టు మిత్రుడిని కరువు గురించి, వివరాలు

అడిగాడు. రెండో ప్రపంచయుద్ధంలో వేలమంది, బ్రిటీషిండియా సైనికులైన భారతీయులు, జర్మనీ, జపాన్ సైన్యాలకు వివిధ యుద్ధరంగాలలో ఖైదీలుగా, పట్టుబడ్డారనీ, వారిని తనకు అప్పగిస్తే వారితోనే బ్రిటీషు వారిపై యుద్ధంచేస్తానని సుభాష్ చంద్రబోస్ హిట్లరుతోనూ, జపాన్ నేతలతోనూ, ప్రతిపాదించగా- వారు అందుకు అంగీకరించి, బోసుబాబుకు ఆయుధాలనూ, భారతీయ యుద్ధఖైదీలనూ, అప్పగించగా బోసు బాబు వారితో అజాద్ హింద్ ఫౌజు రూపొందించి, బర్మాలోగుండా బెంగాల్‌లోకి ఫౌజును నడపడానికి సమాయత్తమైనాడు.

ఈ విషయం గూఢచారుల ద్వారా తెలుసుకొన్న బ్రిటన్ ప్రధాని చర్చిల్, దానికి ప్రతివ్యూహం రచించాడు. (MAN MADE FAMINE)అదే "బెంగాలుకరువు" ఆహారం దాచేస్తే, తిండిలేని జనం, తిరుగుబాటెలా చేస్తారని భావించి పెద్దఎత్తున బియ్యం దాచివేయడానికి వ్యూహం రచించేడు. బ్రిటీషు అధికారుల సూచనమేరకు వ్యాపారులు దొరికినవి దొరికినట్లు, బియ్యకొని అధికారులకు అందించేరు. వారు అనేక నౌకలలో బియ్యం తరలించారు. రహస్య గోదాములలో దాచారు.

వీలుకాని సమయంలో, విమానాశ్రయ రన్ వేలపైనా బియ్యపు బస్తాలు ఉంచి టార్పాలిన్ కప్పి, కాపలా ఉంచారనీ జర్నలిస్టు మిత్రుడు వివరించాడు!

దీనితో బెంగాల్‌లో దారుణమైన ఆహార కొరతతో ప్రజలు





తిండిలేక అల్లాడారు.

1942 జనవరిలో మణుగు బియ్యం ధర 6రూపాయలు.

1942నవంబరుకు ఇది 11రూ. అయింది. 1943 ఫిబ్రవరి -ఏప్రియల్ చివరకు 24కు చేరింది. ఇక 1943 మే నెలలో 30, జులైకి 35 అగస్టుకు 38 అక్టోబరుకు 40కూ చేర్చారు.

గ్రామీణ ప్రాంతాలలో ధర 50 నుంచి 100

వరకూ పలికింది. ఆ క్షామపు రోజుల్లో బియ్యం ఎంత కావాలన్నా దొరికేది! ధర మాత్రం మణుగు 100రూ!

బ్రిటీషు పాలకుల మద్దత్తుతో దొంగ వర్తకులూ షావుకార్లూ 150కోట్లు దోచుకొన్నారు. ( భవానీసేన్ రచన నుండి )తొలి స్వతంత్ర భారత బడ్జెట్ 1947నవంబరు 26 న ప్రవేశ

పెడితే అది 197.29 కోట్లు. దీనితో పోల్చుకొంటే దొంగ వ్యాపారులు ప్రజల ప్రాణాలను ఫణంగా బెట్టి ఎలా దోచేరో అర్థంచేసుకోవచ్చు.

రైతులు తిండికోసం తమ ఎద్దులూ, వ్యవసాయ పరికరాలూ అమ్ముకొన్నారు, సాలీలు మగ్గాలు అమ్ముకొన్నారు.

చర్చిల్ సృష్టించిన ఈ కృత్రిమ కరువువల్లనే కొరత కనిపించింది. ఇది కేవలం 14 లక్షల టన్నులే,

ఇది ఆరువారాల సరఫరాకు సమానం. ఇది దేశ అవసరాలలో స్వల్పం.

దానిని స్వల్ప దిగుమతులద్వారా తీర్చవచ్చు. కానీ లోటు తీర్చడం చర్చిల్ ఆలోచన కాదుగదా? ప్రజలకు తిండి దొరకకుండా చేయాలనేదే అసలు లక్ష్యం కదా?

దీని ఫలితంగా 35 లక్షల మంది మరణించారని KP చట్టోపాధ్యాయ తన విచారణలో నమోదు చేశాడు. ప్రభుత్వమే నియమించిన కమిటీ మరణాలు 15 లక్షలుగా చెప్పింది. ఆస్ట్రేలియాకు చెందిన ప్రొఫెసర్

డా.పోల్యా తన అధ్యయనం ప్రకారం 1943-44 కరువులో 35-50 లక్షలమంది మరణించి ఉంటారనీ ఇది "మేన్ మేడ్ ఫేమిన్"గా అభివర్ణించారు.

బ్రిటన్లు నిర్దాక్షిణ్యమూ కరమైన ఆర్థిక ఎజెండా కలిగి ఉన్నారనీ, అదే ఈ బెంగాలుకరువుకు మూలం అన్నారు. ఈ దశలో ఆహారం ఎగుమతులకు (భారత్ నుండి) అనుమతించడం ఘోరమని అన్నారు.

ఈ కరువుకు చిన్న రైతులూ,వ్యవసాయ కూలీలూ, చేతివృత్తులవారూ బలైనారు. చిన్నరైతులు తమ అవసరాలకు సరిపడా పండించలేదు, లేదా పంట దాచుకోలేదు. కరువును ఊహించలేదు గదా.

ప్రాణాలు నిలబెట్టుకోవడానికి పొలాలూ, వ్యవసాయ పనిముట్లూ ఎడ్లూ, అమ్ముకోవలసి వచ్చింది. 7,10,000 ఎకరాల మాగాణి భూమి అమ్మేశారు. తరువాత ఇందులో, కేవలం 20,000 ఎకరాలు మాత్రమే తిరికి వెనక్కు తీసుకోగలిగేరు. ఇక చేతి వృత్తులవారైన మాదిగ, సాలి, కమ్మరి, కుమ్మరి, బెస్తలూ ఎంత దుర్భర పరిస్తితులు అనుభవించారో ఊహించుకోవలసిందే. కలకత్తానగరంలోకి ప్రవేశించిన 1,25,000 మంది పేద మహిళలలో 30,000 మంది తమని

తాము ప్రాణాలు నిలుపుకోవడానికి వ్యభిచార గృహాలకు అమ్ముకొన్నారు.

ఆ డబ్బు తిండికి గడవని తమ కుటుంబాలకిచ్చారని, రజనీ పామీదత్ తన ఉద్గ్రంథం "నేటిభారతదేశం"లో వివరించారు!

పిల్లలను సాకలేక, పసికందులను రోడ్లపక్కన వదిలేసి, ఏ దయగల తల్లులో తీసుకు వెళ్ళి సాకరా అని వెళ్ళేవారు. కుటుంబ, యజమానులు భార్యాబిడ్డలకూ, తల్లితండ్రులకూ తిండి సమకూర్చలేక, కుటుంబాలను వదిలేసి పారిపోయారు.

బెంగాలు శవాల గుట్టగా మారింది! దీని ప్రభావం పరిసర ప్రాంతాలపైనా బడింది. ఒరిస్సా పర్యటనకు వచ్చిన నెహ, అక్కడి దుర్భర పరిస్థితులూ, సమీపంలో రైలు వేగన్లలో రవాణా అవుతున్న ఆహారధాన్యాలు చూసి

ప్రజలు ఆ వేగన్లను లూటీ చేయరెందుకని ప్రశ్నించినట్లు, ఓ సీనియర్ జర్నలిస్టు మనపత్రికలో తన జ్ఞాపకంగా రాశారు.

తెలుగునాట నాజర్ బుర్రకథ దళం బెంగాలు కరువును ప్రజల ముందుంచి విరాళాలూ ధాన్యమూ వసూలుచేసి బెంగాలు పంపేరు. తెలుగు నాట పెళ్ళిళ్ళలో ముందుగా తమ బియ్యం రేషను పంపితేనే భోజనం!

ఇది ఆనాటి శుభలేఖలలో క్రింద రాసేవారు,

వందేమాతరం, రచయిత బంకించంద్ర ఛటర్జీ తన "ఆనందమఠం"లో ఈ దారుణ కరువులనూ, వర్ణిస్తాడు.

బ్రిటీషు వారి విధానాలవల్ల ఆకాలంలో, చాలా కరువులు

సంభవించాయి. 1765-1947 మధ్యకాలంలో 15 కరువులు సంభవించాయి. ఈకరువులలో 5 కోట్లమందికి పైగా, మరణించారు. అంతకు ముందు భారతీయ రాజులూ, సుల్తానులూ, మొఘలుల పాలనలో కరువులు రాలేదా అంటే వచ్చాయి

ఆ కరువు కాలంలో, పాలకులు తమ ధాన్యాగారాలు తెరిచి ప్రజలను ఆదుకొనేవారు. వారికి దోచుకొని దాచుకొనడానికి వేరే మాతృదేశం లేదు. కానీ ఈస్టిండియా కంపెనీ పూర్తి వ్యాపారులు. వీరు 100 పన్నులు వసూలు చేస్తే ఒక రూపాయి వలస భారతంలో ఖర్చు చేసేవారు. వారి పాలనలో బ్రిటన్ లోని మాంఛెస్టరు నగరం డ్రయినేజీకి, ఖర్చు చేసినంతే, భారత సాగునీటికి ఖర్చు చేసేరంటే ,ఎంతకరులో, ఫక్తువ్యాపారులనే విషయం అర్దం చేసుకోవాలి. ఫలితంగా చెరువులూ కాలువలూ ఇతరనీటి వసతులూ మరమ్మత్తులకు నోచుకోక వ్యవసాయం ఈసురోమంటుండేది. పైగా "పండినా-ఎండినా" పన్ను చెల్లించాలి.

తరువాతి బ్రిటీషు పార్లమెంటూ, దోచుకోవడమూ తరలించడమే పార్లమెంటు పాలనలో బయటి ప్రపంచానికి చూపడానికి తాము నాగరికులమని చెప్పుకోవడానికి, కొంత రేషన్ ఇవ్వడం, గంజికేంద్రాలూ నడిపేవారు. కానీ అది లాంఛన ప్రాయమే.

ఈకరువులనుఉద్దేశించే బంకించంద్ర ఛటర్జీ తన నవల"ఆనందమఠం"లో తిండిలేని అభాగ్యులు, నరమాంస భక్షణకూ సిద్ధపడిన పరిస్థితులు వర్ణిస్తాడు.

కొందరు యువకులు సన్యాసి వేషాలలో బ్రిటీషు ఖజానాలపై దాడిచేసి ఆ ధనం, పేదలకు రాబిన్ హుడ్ తరహాలో పంచడమూ రాసేరు. దీనిని ఇతివృత్తంగా ఇటీవల బాలీవుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్ ముఖ్య పాత్రధారిగా "లాల్ కెప్తాన్" అనే సినిమా కూడా తీశారు! అమెజాన్ ప్రైంలో దొరుకుతుంది.

మనకు తెలియని మన చరిత్ర కొంతయినా యువతకు పరిచయం చేయాలనే ప్రయత్నమే ఈ చిన్న రచన!

చర్చిల్ ఇంత ఘోరానికి తలపడి, లక్షలమందిని నిర్దాక్షిణ్యంగా పొట్టన బెట్టుకొన్నా అతడిని "రాజనీతిజ్ఞుడుగా" మనం చదువుకోవడమే పెను విషాదం!

(యం.వి.క్రిష్ణయ్య గారి జ్ఞాపకాలు)

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 05, ఆగస్టు 2024


## జనం ఛీ కొట్టినా జగన్ మాత్రం తన ఛీటింగ్ బుద్ధి మార్చుకోలేదు

- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, మహానాడు:

జనం ఛీ కొట్టినా జగన్ మాత్రం తన ఛీటింగ్ బుద్ధి మార్చు కోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఏదో జరిగిపోతున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ను అరాచక ఆంధ్రప్రదేశ్ గా మార్చి రాష్ట్రంలో రక్తపుటేరులు పారించింది మీరు కాదా జగన్ రెడ్డి?

హత్యా రాజకీయాలకు కేరాఫ్ వైసీపీ. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజల మొదలుకొని ప్రతిపక్ష నేతల వరకు వారిపై దాడులు, దౌర్జన్యాలు జరగని రోజు ఏదైనా ఉందా? పల్నాడులో తెలుగుదేశం పార్టీ కార్యకర్త తోట చంద్రయ్యను నడిరోడ్డుపై గొంతు కోసి చంపింది ఎవరు? ఆనాడు జగన్మోహన్ రెడ్డి కళ్లుమూసుకొని కూర్చున్నారా?

రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగానే ఉన్నాయి. జగన్ మానసిక పరిస్థితే బాగాలేదు. అధికారం పోయేసరికి ఏం చేయాలో అర్థం కాక కూటమి ప్రభుత్వంపై అబద్ధాలతో కుట్రలు పన్నుతున్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైనింగ్ ముఠా పాలన నడిపింది మీరు కాదా జగన్ రెడ్డి? ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై ఇప్పుడైనా తప్పుడు ప్రచారాలు మానుకో.. లేదంటే వచ్చే ఎన్నికల్లో మీరు ఎమ్మెల్యేగా కూడా గెలవలేరు. ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేసినా జగన్‌లో ఎటువంటి మార్పు రాలేదు. జగన్ తప్పుడు ప్రచారాన్ని జనం నమ్మే పరిస్థి తుల్లో లేరు. త్వరలో వైసీపీ కార్యాలయానికి టులెట్ బోర్డు పెట్టు కోవడం ఖాయం.

## పంటలు నష్టపోయిన రైతులకు 80% రాయితీపై విత్తన పంపిణి

- ఎన్డీయే ప్రభుత్వం రైతు మేలు కోరే ప్రభుత్వం
- తక్షణ అమలుకు ఆదేశాలు
- వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు

విజయవాడ,మహానాడు:

అధిక వర్షాల కారణంగా ముంపునకు గుర్రై పంటలు నష్టపోయిన రైతులకు 80% రాయితీపై విత్తన పంపిణి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

రైతు మేలు కోరుకునే ప్రభుత్వం కాబట్టే రైతుల కష్టాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జూన్ మరియు జూలై నెలలో సాధారణానికి మించి 48.6% అధిక వర్ష పాతం నమోదు కావడం వలన ఇప్పటికే వరి ఊడ్పుల కోసం సిద్ధంగా వున్న సుమారు 1406 హెక్టర్ల నారుమళ్లు మరియు 33వేల హెక్టర్లలో నాట్లు పూర్తైన వరి పంట ముంపునకు గుర్రైందని అన్నారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రుల బృందం ముంపు ప్రాంతాల్లో పర్యటించామని, మంత్రుల బృందం, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ జిల్లాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమీక్షలు నిర్వహించి ముందస్తుగానే రైతుల అవసరాలకు తగినట్టుగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను తయారు చేస్తున్నామన్నారు..



ముంపునకు గుర్రై పంటలు దెబ్బతిన్న రైతులకు సత్వర సహాయంగా, వెనువెంటనే విత్తుకొనుటకు 80% రాయితీపై వరి పంట విత్తనాలను పంపిణి చేయటకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ఇందులో భాగంగా సుమారు 6356 క్వింటాళ్ల వరి విత్తనాలను సంబంధిత జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి జిల్లాలో గల ప్రతి రైతు సేవా కేంద్రాల వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా పంపిణి చేయటానికి సిద్ధం చేశామన్నారు.

అధిక వర్షాల వలన నారుమళ్లు మరియు నాటిన వరి పంటలు దెబ్బ తిన్న రైతులు 80% రాయితీపై తమతమ గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీ పొంది మంచి సాగు యాజమాన్య పద్ధతులు పాటించి, అధిక దిగుబడులు సాధించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

# సామాజిక న్యాయం.. భారతదేశంలో రిజర్వేషన్లు

(టివి గోవింద రావు)

భారతదేశంలోని పురాతన కుల వ్యవస్థ దేశంలో రిజర్వేషన్ వ్యవస్థ ఆవిర్భావానికి కారణం. సరళంగా చెప్పాలంటే, ఇది ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థలు మరియు చట్టసభలలో కూడా నిర్దిష్ట జనాభాకు సీట్లను పొందేందుకు వీలు కల్పిస్తుంది.

ఈ వర్గాలు తమ కుల గుర్తింపు కారణంగా చారిత్రక అన్యాయాన్ని ఎదుర్కొన్నాయి. కోటా ఆధారిత నిశ్చయాత్మక చర్యగా,రిజర్వేషన్‌ను సానుకూల వివక్షగా కూడా చూడ వచ్చు. భారతదేశంలో, ఇది భారత రాజ్యాంగం మద్దతుతో ప్రభుత్వ విధానాలచే నిర్వహించబడుతుంది.

### రిజర్వేషన్ల చారిత్రక నేపథ్యం

విలియం హంటర్ మరియు జ్యోతిరావ్ పూలే 1882లో కుల ఆధారిత రిజర్వేషన్ వ్యవస్థ యొక్క ఆలోచనను మొదట రూపొందించారు. 1920లో సర్ కూర్మా వెంకట రెడ్డి నాయుడు ఆంధ్రా ప్రాంతానికి చెందిన కాపులకు బి.సి. హోదాను అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ లో ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హోదాలో పోరాటం చేసి తొలుత కాపులకు రిజర్వేషన్లు కల్పించారు..

1933లో బ్రిటిష్ ప్రధానమంత్రి రామ్‌సే మక్‌డొనాల్డ్ 'కమ్యూనల్ అవార్డు'ను అందించినప్పుడు ఈనాడు ఉన్న రిజర్వేషన్ వ్యవస్థ దాని నిజమైన అర్థంలో ప్రవేశపెట్టబడింది. ఈ అవార్డు ముస్లింలు, సిక్కులు, భారతీయ క్రైస్తవులు, ఆంగ్లో-ఇండియన్లు, యూరోపియన్లు మరియు దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పాటు చేసింది.

సుదీర్ఘ చర్చల తర్వాత, గాంధీ మరియు అంబేద్కర్ 'పూనా ఒప్పందం'పై సంతకం చేశారు, అందులో నిర్దిష్ట రిజర్వేషన్లతో ఒకే హిందూ ఓటర్లు ఉండాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యానంతరం మొదట్లో ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించారు.మండల్ కమిషన్ సిఫార్సుల మేరకు 1991లో ఓబీసీలను రిజర్వేషన్ల పరిధిలోకి చేర్చారు .

### మండల్ కమిషన్

రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ద్వారా అందించబడిన అధికారాలను ఉపయోగించి , రాష్ట్రపతి 1978 డిసెంబర్‌లో బిపి మండల్ అధ్యక్షతన వెనుకబడిన తరగతుల కమిషన్‌ను నియమించారు.

భారతదేశం "సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుక బడిన తరగతుల"ను నిర్వచించడానికి మరియు ఆ తరగతుల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేయడానికి ప్రమాణాలను నిర్ణయించడానికి కమిషన్ ఏర్పడింది .

మండల్ కమీషన్ భారతదేశ జనాభాలో దాదాపు 52 శాతం OBCలు ఉన్నారని, కాబట్టి 27% ప్రభుత్వ ఉద్యోగాలు వారికి రిజర్వ్ చేయబడాలని నిర్ధారించింది.

కమిషన్ సామాజిక, విద్యా మరియు ఆర్థిక వెనుక బాటుకు సంబంధించి పదకొండు సూచికలను అభివృద్ధి చేసింది. హిందువులలో వెనుకబడిన తరగతులను గుర్తించడమే కాకుండా, హిందూయేతరులలో (ఉదా, ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు మరియు బౌద్ధులు) వెనుకబడిన తరగతులను కూడా కమిషన్ గుర్తించింది. .

ఇది 3,743 కులాల ఆల్-ఇండియా ఇతర వెనుకబడిన తరగతుల (OBC) జాబితాను మరియు 2,108 కులాలతో మరింత అణగారిన "అణగారిన వెనుకబడిన తరగతుల" జాబితాను రూపొందించింది.

1992 ఇంద్ర సాహ్నీ కేసులో, వెనుకబడిన తరగతులకు 27 శాతం కోటాను సమర్థిస్తూ, ఉన్నత కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు 10% ప్రభుత్వ ఉద్యోగాలను రిజర్వ్ చేస్తూ ప్రభుత్వ నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

ఉమ్మడి రిజర్వేషన్ లబ్ధిదారులు భారతదేశ జనాభాలో 50 శాతానికి మించకూడదనే సూత్రాన్ని ఇదే కేసులో సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.

'క్రీమీ లేయర్' అనే భావన కూడా ఈ తీర్పు మరియు వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ప్రారంభ నియామకాలకే పరిమితం కావాలి మరియు పదోన్నతులకు విస్తరించకూడదనే నిబంధన ద్వారా కరెన్సీని పొందింది.

ఇటీవలే, రాజ్యాంగ (103 వ సవరణ) చట్టం 2019 ప్రకారం అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలోని "ఆర్థికంగా వెనుకబడిన" వారికి ప్రభుత్వ ఉద్యోగాలు మరియు విద్యా సంస్థల్లో 10% రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఈ చట్టం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 15 మరియు 16ను సవరించి, ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వానికి అధికారం కల్పిస్తూ క్లాజులను జోడించింది.

ఈ 10% ఆర్థిక రిజర్వేషన్లు 50% రిజర్వేషన్ పరిమితి కంటే ఎక్కువగా ఉన్నాయి. భారతదేశంలో రిజర్వేషన్లను నియంత్రించే రాజ్యాంగ నిబంధనలు పార్ట్ XVI కేంద్ర మరియు రాష్ట్ర శాసనసభలలో SC మరియు STల రిజర్వేషన్



గురించి వ్యవహరిస్తుంది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) మరియు 16(4) రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు SC మరియు ST సభ్యులకు ప్రభుత్వ సర్వీసులలో సీట్లను రిజర్వ్ చేయడానికి వీలు కల్పించాయి.

రాజ్యాంగం (77 వ సవరణ) చట్టం, 1995 ద్వారా రాజ్యాంగాన్ని సవరించారు మరియు ప్రమోషన్‌లో ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్టికల్ 16లో కొత్త క్లాజ్ (4A) చేర్చబడింది .

తర్వాత, రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా పదోన్నతి పొందిన SC మరియు ST అభ్యర్థులకు పర్యవసానంగా సీనియారిటీని అందించడానికి రాజ్యాంగ (85 వ సవరణ) చట్టం, 2001 ద్వారా నిబంధన (4A) సవరించబడింది.

రాజ్యాంగ 81 వ సవరణ చట్టం, 2000లో ఆర్టికల్ 16 (4B) చొప్పించబడింది, ఇది ఒక సంవత్సరం భర్తీ చేయని ఖాళీలను తదుపరి సంవత్సరంలో SC/STలకు రిజర్వ్ చేయడానికి రాష్ట్రాన్ని అనుమతిస్తుంది, తద్వారా మొత్తం సంఖ్యపై యాభై శాతం రిజర్వేషన్ల పరిమితిని రద్దు చేసింది. ఆ సంవత్సరం ఖాళీలు.

ఆర్టికల్ 330 మరియు 332 వరుసగా పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభలలో ఎస్సీ మరియు ఎస్టీలకు సీట్ల రిజర్వేషన్ ద్వారా నిర్దిష్ట ప్రాతినిధ్యాన్ని అందిస్తుంది..

ఆర్టికల్ 243డి ప్రతి పంచాయతీలో ఎస్సీ మరియు ఎస్టీలకు సీట్ల రిజర్వేషన్లను అందిస్తుంది.

ఆర్టికల్ 233T ప్రతి మున్సిపాలిటీలో ఎస్సీ మరియు ఎస్టీలకు సీట్ల రిజర్వేషన్లను అందిస్తుంది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 335 ప్రకారం ఎస్టీలు మరియు ఎస్టీల క్లెయిమ్‌లను పరిపాలనా సమర్థత నిర్వహణతో రాజ్యాంగ పరంగా పరిగణనలోకి తీసుకుంటారు.

### రిజర్వేషన్ యొక్క జ్యుడీషియల్ స్క్రూటినీ

స్టేట్ ఆఫ్ మద్రాస్ వర్సెస్ శ్రీమతి చంపకం దొరైరాజన్ (1951) కేసు రిజర్వేషన్ అంశంపై సుప్రీం కోర్టు మొదటి ప్రధాన తీర్పు. ఈ కేసు రాజ్యాంగంలో మొదటి సవరణకు దారితీసింది. రాష్ట్రంలోని ఉద్యోగాల విషయంలో, ఆర్టికల్ 16(4) వెనుకబడిన తరగతి పౌరులకు అనుకూలంగా రిజర్వేషన్లు కల్పిస్తుండగా, ఆర్టికల్ 15లో అలాంటి నిబంధన ఏదీ చేయలేదని ఈ కేసులో సుప్రీంకోర్టు ఎత్తిచూపింది.

ఈ కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పార్లమెంటరీ క్లాజ్ (4)ని చేర్చడం ద్వారా ఆర్టికల్ 15ను సవరించింది.

ఇంద్ర సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1992) కేసులో కోర్టు ఆర్టికల్ 16(4) పరిధిని మరియు పరిధిని పరిశీలించింది.

రిజర్వేషన్ల లబ్ధిదారుల జాబితా నుండి OBCల క్రీమీ లేయర్‌ను మినహాయించాలని, ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఉండకూడదని కోర్టు చెప్పింది బీ మరియు మొత్తం రిజర్వు కోటా 50% మించకూడదు.

ఆర్టికల్ 16(4A)ని ప్రవేశపెట్టిన 77 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పార్లమెంటు స్పందించింది .

ప్రభుత్వ ఉద్యోగాల్లో కమ్యూనిటీలకు తగిన ప్రాతినిధ్యం లేకపోతే పబ్లిక్ సర్వీసెస్‌లో పదోన్నతుల్లో ఎస్సీ మరియు ఎస్టీలకు అనుకూలంగా సీట్లను రిజర్వ్ చేసే అధికారాన్ని ఆర్టికల్ రాష్ట్రానికి అందిస్తుంది.

ఎమ్. నాగరాజ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2006 కేసులో సుప్రీం కోర్ట్ ఆర్ట్ 16 (4A) యొక్క రాజ్యాంగ చెల్లుబాటును సమర్థిస్తూ, రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు కావ డానికి అటువంటి రిజర్వేషన్ విధానం క్రింది మూడు రాజ్యాంగ అవసరాలను సంతృప్తిపరుస్తుంది:

ఎస్సీ, ఎస్టీ సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండాలి.

ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లేదు.

ఇటువంటి రిజర్వేషన్ విధానం పరిపాలనలో మొత్తం సామర్థ్యాన్ని ప్రభావితం చేయదు .

2018 నాటి జర్నైల్ సింగ్ వర్సెస్ లక్ష్మి నారాయణ్ గుప్తా కేసులో, పదోన్నతుల్లో రిజర్వేషన్లు, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల వెనుకబాటుతనంపై లెక్కించదగిన డేటాను రాష్ట్రం సేకరించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది.

క్రీమీ లేయర్ మినహాయింపు SC/STలకు కూడా వర్తిస్తుందని, అందువల్ల వారి కమ్యూనిటీలోని క్రీమీలేయర్‌కు చెందిన SC/ST వ్యక్తులకు ప్రమోషన్‌లో రాష్ట్రం రిజర్వేషన్లు మంజూరు చేయలేదని కోర్టు పేర్కొంది.

పర్యవసానంగా సీనియారిటీతో ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అనుమతించే కర్ణాటక చట్టాన్ని మే 2019లో సుప్రీంకోర్టు సమర్థించింది.

### రిజర్వేషన్ ఎందుకు అవసరం?

దేశంలో వెనుకబడిన కులాలు ఎదుర్కొంటున్న చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడం. శతాబ్దాల తరబడి వనరులు మరియు సాధనాలు అందుబాటులో ఉన్న వారితో పోటీ పడలేనందున వెనుకబడిన విభాగానికి ఒక స్థాయి మైదానాన్ని అందించడం. రాష్ట్రంలోని సేవల్లో వెనుకబడిన తరగతులకు తగిన ప్రాతినిధ్యం ఉండేలా చూడటం .

వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం .

మెరిటోక్రసీ ప్రాతిపదికగా సమానత్వాన్ని నిర్ధారించడానికి అంటే ప్రతి ఒక్కరినీ మెరిట్ ఆధారంగా తీర్పు చెప్పే ముందు ఒకే స్థాయికి తీసుకురావాలి.

రిజర్వేషన్‌కి వ్యతిరేకంగా వాదన

ప్రభుత్వ సర్వీసుల్లో రిజర్వేషన్లు ప్రభుత్వ ఉద్యోగుల మధ్య విభేదాలు మరియు శత్రుత్వానికి దారితీశాయి, కార్యాలయంలో వాతావరణాన్ని చెడగొట్టాయి.

రిజర్వేషన్ విధానం యొక్క లక్ష్యం కుల నిర్మూలన కాదు, కానీ కుల ఆధారిత రిజర్వేషన్ మాత్రమే సమాజంలో కుల భావనను శాశ్వతం చేస్తుంది.

చారిత్రాత్మకంగా వెనుకబడిన వర్గాలకు వనరులకు సమాన ప్రాప్తి కల్పించబడుతుందని నిర్ధారించడానికి రిజర్వేషన్ ప్రవేశపెట్టబడింది, అయితే ఆర్థిక పురోగతితో సంబంధం లేకుండావారు సామాజికంగా వెనుకబడి ఉన్నారు.

రిజర్వేషన్లు ఆత్మగౌరవాన్ని నాశనం చేస్తాయి, ఎంతగా అంటే ఉత్తమమైనవాటిని నిర్ణయించడానికి పోటీ లేదు.

అనేక ప్రగతిశీల దేశాలకు పునాది అయిన మెరిటోక్రసీకి రిజర్వేషన్లు అతిపెద్ద శత్రువు.

వర్గ విధేయతలు మరియు ఆదిమ గుర్తింపులను ప్రేరేపించడం ద్వారా సంకుచిత రాజకీయ లక్ష్యాలను చేరుకోవడానికి ఇది ఒక సాధనంగా మారింది.

వెనుకబడిన కులాలలోని ఆధిపత్య మరియు ఉన్నత వర్గం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందింది మరియు వెనుక బడిన కులాలలో అత్యంత అట్టడుగున ఉన్నవారు అట్టడుగున ఉండిపోయారు.

చాలామంది అగ్రవర్ణ పేదలు కూడా సమాజంలో నిరాశను పెంచే వివక్ష మరియు అన్యాయాన్ని ఎదుర్కొంటున్నందున రిజర్వేషన్లు చేర్చడం కంటే మినహాయింపు యొక్క యంత్రాంగంగా మారింది.

### రిజర్వేషన్ డిమాండ్లు పెరగడానికి గల కారణాలు

తప్పుడు ఆలోచనలతో కూడిన అభివృద్ధి విధానాల వల్ల కలిగే దుష్ప్రభావాలకు రిజర్వేషన్ ఒక ఔషధంగా ఎక్కువగా కనిపిస్తుంది .

హర్యానా, గుజరాత్ మరియు మహారాష్ట్ర వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో, వారి ఆర్థిక వ్యవస్థలు సాపేక్షంగా మెరుగ్గా ఉన్నప్పటికీ, మూడు విషయాలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి:

తీవ్రమైన వ్యవసాయ సంక్షోభం, ఉపాధి వృద్ధిలో స్తబ్దత మరియు అభివృద్ధి పథంలో అవకతవకలు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వాలకు కోర్సు కరెక్షన్ చేయడం కంటే రిజర్వేషన్ గురించి మాట్లాడడం సులువు .

అగ్ర కులాల మధ్య పెరుగుతున్న రిజర్వేషన్ డిమాండ్లు ప్రత్యేక హక్కును కోల్పోతామన్న భయం మరియు మార్పును తట్టుకోలేకపోవటం వలన కూడా ఉత్పన్నమవుతున్నాయి.

ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో అగ్రవర్ణాలు వెనుకబడిన తరగతులకు సమానమైన ప్రయోజనాలను పొందనందున వారు ప్రతికూలంగా భావించడం ప్రారంభించారు.

### సూచనలు

రిజర్వేషన్ ప్రయోజనాలు అణగారిన కులాల నుండి చాలా మంది అణగారిన పిల్లలకు అందాలిబీ కులం ట్యాగ్‌తో ఉన్న కొంతమంది ప్రత్యేక పిల్లలకు కాదు.

ఉన్నత స్థాయి అధికారుల కుటుంబాలు, అధిక ఆదాయ నిపుణులు మరియు నిర్దిష్ట ఆదాయానికి మించిన ఇతరులు ప్రత్యేకించి ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ ప్రయోజనాలను పొందకూడదు.

రిజర్వేషన్ ద్వారా ప్రతి సంఘం నుండి పేదవారికి సహాయం చేయడానికి న్యాయమైన మరియు ఆచరణాత్మక మార్గాలు సాధ్యమే మరియు అవసరం.

రిజర్వేషన్ల ప్రక్రియ నిజంగా ఆర్థికంగా వెనుకబడిన వ్యక్తులను ఫిల్టర్ చేయాలి మరియు వారందరికీ న్యాయం చేయాలి. అట్టడుగు స్థాయిలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు అవసరం.

అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉంది , ఎందుకంటే అన్‌రిజర్వ్‌డ్ సెగ్మెంట్‌లు, నిబంధనను వ్యతిరేకిస్తూనే ఉంటారు, రిజర్వ్‌డ్ సెగ్మెంట్‌లలోని అత్యంత అవసరమైన విభాగాలు ఈ నిబంధన నుండి ఎలా ప్రయోజనం పొందాలి లేదా అలాంటి నిబంధనలు ఉన్నాయా అనే దాని గురించి చాలా అరుదుగా తెలుసు.

అన్ని కులాల్లోని క్రీమీలేయర్‌ను రిజర్వేషన్ నుండి మినహాయించడం మరియు ఉన్నత విద్య లేదా ఉద్యోగాలలో ప్రవేశానికి వారికి రిజర్వేషన్‌ను పెద్దపీట వేసే బదులు వారి సామర్థ్యాలను పెంపొందించడం వంటి సమూల పరిష్కారాలు.

### ముందుకు దారి

సమాజంలోని అణగారిన మరియు ఆర్థికంగా వెనుక బడిన వర్గాల ప్రయోజనాల కోసం తగిన సానుకూల వివక్షను అందించినంత వరకు రిజర్వేషన్ న్యాయమైనది .

కానీ అది సమాజానికి హాని కలిగించే విధంగా ఉన్నప్పుడు మరియు సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఇతరులను పణంగా పెట్టి కొందరికి ప్రత్యేకాధికారాలను కల్పిస్తున్నప్పుడు, వీలైనంత త్వరగా దానిని తొలగించాలి.

రిజర్వేషన్ల నుండి మినహాయించబడిన సంఘాలు రిజర్వేషన్ కేటగిరీలో చేర్చబడిన కులాల పట్ల శత్రుత్వాన్ని మరియు పక్షపాతాన్ని కలిగి ఉంటాయి.

ఎక్కువ మంది ప్రజలు ముందుకు వెళ్లడం కంటే వెనుకబాటుతనం కోసం ఆకాంక్షించినప్పుడు, దేశమే స్తబ్దుగా మారుతుంది. ప్రవేశ అడ్డంకులను సడలించడం ద్వారా మెరిటోక్రసీని కలుషితం చేయకూడదు, బదులుగా నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రోత్సహించాలి.

వెనుకబడిన వారికి న్యాయం, ముందుకు వచ్చిన వారికి సమానత్వం మరియు మొత్తం వ్యవస్థకు సమర్థత మధ్య సమతౌల్యాన్ని కనుగొనడానికి బలమైన రాజకీయ సంకల్పం అనివార్యం.

(రచయిత ప్రముఖ న్యాయవాది)

జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 05, ఆగస్టు 2024




## ఎసిఏ ఎన్నికల ఆఫీసర్‌గా
# నిమ్మగడ్డ రమేష్ నియామకం

- **ఎసిఏ ప్రత్యేక సర్వసభ సమావేశానికి హాజరు**
- **ఎంపి కేశినేని శివనాథ్**

**విజయవాడ,మహానాడు:**
ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కి జరగబోయే ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారిగా మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్‌ను నియమించినట్లు విజయవాడ ఎంపి, కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ తెలిపారు. ఎసిఏ ప్రత్యేక సర్వ సభ సమావేశం ఆదివారం బందరు రోడ్డులోని లెమన్ ట్రీ హోటల్ లో జరిగింది.

ఈ సమావేశం అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో పాత బోర్డ్ సభ్యుల రాజీనామాలు ఆమోదించటం జరిగిందని, అలాగే వారు ఎసిఏ కి చేసిన సేవలకి కృతజ్ఞతగా సన్మానించటం జరిగిందని తెలిపారు. మరో నెల రోజుల్లో ఎసిఏ ఎన్నికలు జరుగుతాయని, ఈ నెల రోజులు ఎసిఏ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.

ఈ కమిటీలో ఆర్.వి.ఎస్.కె రంగరావు మాజీ మంత్రి, మ్యాన్ చో ఫేరార్, జాగర్ల మూడి మురళీ మోహన్ రావు సభ్యులుగా వుంటారన్నారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో క్రికెట్ స్టేడియాల పరిస్థితిపై, క్రికెట్ ప్లేయర్స్ సదుపాయలపై చర్చించినట్లు తెలిపారు. ఈ అంశాలకు సంబంధించి పలు సలహాలు,సూచనలు అందించినట్లు ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు.

ఈ సమావేశంలో ఎసిఏ మాజీ సెక్రటరీ గోపినాథ్ రెడ్డి, మాజీ జాయింట్ సెక్రటరీ రాకేష్, మాజీ మంత్రి ఆర్.వి.ఎస్.కె రంగరావు, సానా సతీష్, మాజీ కోశాధికారి చలం వివిధ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# కేంద్రం తెలంగాణకు బంగారు గుడ్లు ఇస్తోంది

- **రాష్ట్రానికి గాడిద గుడ్డు కాదు బంగారు బాతు గుడ్డు ఇస్తుంది**
- **బద్నాం చేసేందుకు అప్పటి కేసీఆర్, ఇప్పుడు రేవంత్ ప్రయత్నం**
- **కాగ్ రిపోర్ట్ కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు చెంపదెబ్బ**
- **కేంద్రం నుండి నిధులు వచ్చినా రాలేదని అబద్ధాలు**
- **బస్తీ దవాఖానల్లో బీపీ , షుగర్ ట్యాబ్లెట్ లు కూడా అందుబాటులో లేవు.**
- **బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమ**



**హైదరాబాద్,మహానాడు:**
కేంద్రం బంగారు బాతు లాగా తెలంగాణ కు బంగారు గుడ్లను ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన కాగ్ రిపోర్ట్ లో కేంద్రం ఒక్క హెల్త్ సెక్టార్ లో 2016 – 2022 ఆర్థిక సంవత్సరాలకు తెలంగాణ కు ఇచ్చిన నిధుల వివరాలు కేంద్రం బంగారు బాతు గుడ్లను ఇస్తుందనడనికి నిదర్శనం.

బడ్జెట్ సమావేశాలలో ముఖ్యమంత్రి, మంత్రులు వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడారు. కేంద్రం నుండి నిధులు వచ్చినా రాలేదని అబద్ధాలు చెప్పారు. కాగ్ రిపోర్ట్ కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు చెంపదెబ్బ లాంటిది. ప్రభుత్వం ను ఎడమచేయితో చెంపదెబ్బ కొట్టినట్టుంది రిపోర్ట్. వైద్య ఆరోగ్య శాఖకు కేంద్రం నుంచి వచ్చిన నిదులు, తిరిగి వెళ్ళిపోయిన నిధులు ఈ రిపోర్ట్‌లో చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బంగారు బాతు గుడ్డు లాంటిది.కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి లు గాడిద గుడ్డు స్తోత్రం పాటిస్తున్నారు.42 శాతం డెవల్యూషన్ ఫండే కాకుండా అనేక మార్గంలో డబ్బు ఇస్తుంది కేంద్ర ప్రభుత్వం. కేంద్రం ను బద్నాం చేసేందుకు అప్పటి కేసీఆర్, ఇప్పుడు రేవంత్ ప్రయత్నం చేస్తున్నారు గతం లో కేసీఆర్ ప్రధాని మోదీ వచ్చినప్పుడు అనేక కారణాలతో కలువకుండా తప్పించుకున్నాడు.ఇప్పుడు మోదీ ని బడేబాయ్ అంటూ చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మోదీ ని తిడుతున్నారు. .

ఒకరు కలవకుండా నిందించి, మరొకరు కలిసి నిందించి , నిందించడమే ప్రధాన ఉద్దేశం గా పెట్టుకున్నారు తప్ప తెలంగాణ అభివృద్ధి కోసం కలిసి పని చేయాలనే ఉద్దేశం లేదు.

కేంద్రంపై కొట్లాట పెట్టుకోవడం కోసం రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిన బీఆర్ఎస్ ను కలిసి పోరాటం చేద్దాం అని పిలుపునిచ్చిన కాంగ్రెస్ , తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉంటే వారికి ఒక నివేదిక ఇచ్చి తెలంగాణకు ఇవి కావాలి అని ఎందుకు అడగరు? రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే మీకు ముఖ్యమని దీన్ని బట్టి అర్థమైతుంది.

నేషనల్ హెల్త్ మిషన్ 2017 నియమాల ప్రకారం వైద్య ఆరోగ్య శాఖకు 8 శాతం బడ్జెట్ కేటాయించాలి, కాని 3.9 శాతయే కేటాయించారు.. గత ప్రభుత్వం 5 శాతం కేటాయించి ఆ మొత్తం కూడా ఖర్చు చేయలేదు.

**కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 2016 నుంచి 2022 వరకు కేంద్రం తెలంగాణకు కేటాయించిన నిధులు**

2016-17 లో 1201 కోట్లు
2017-18 లో 1660
2018-19 లో 1466
2019-20 లో 2030
2020-21 లో 2310
2012-22లో 939కోట్లు

నేషనల్ హెల్త్ మిషన్ కింద కేంద్రం వాట 60% ప్రకారం 2016 నుంచి 2022వరకు విడుదల చేసిన నిధులు 856, 570,520,649,1765,1246 కోట్ల రూపాయలు .

కేంద్ర ప్రభుత్వం టీవీవిపిలకు 3.20కోట్లు విడుదల చేసింది. దానిని డ్రా చేసుకుని ఏ పని చేయలేదు. ఐటీడీఏ కింద 25కోట్ల రూపాయలు వస్తే 12.5 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. NPCD-CS అమలు కోసం కేంద్రం 32.59 కోట్లు ఇస్తే రాష్ట్రం తన వాటా విడుదల చేయలేదు..అయూష్ మిషన్ కింద ఆరేళ్ల లో కేంద్ర ప్రభుత్వం 68 కోట్ల రూపాయలు ఇచ్చింది, టీబీ నియంత్రణ కోసం 176 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది.

కుష్టు రోగ నివారణ కోసం 24 కోట్లు, మలేరియాను పారద్రోలేందుకు కోట్ల రూపాయలు కేటాయించింది.పీఎం మాతృ వందన యోజన కింద మాతృ మూర్తులకు ఇచ్చే డబ్బు లతో కేసీఆర్ కిట్ కంటే ఎక్కువ పేరొస్తుంది అని వాటిని వాడుకోలేదు. ఆసుపత్రుల నిర్మాణం కోసం నిధులు ఇస్తే దారి మళ్లిస్తారు. దారి మళ్లించలేని నిధులను తీసుకుని తీసుకోలేదు అని అబద్దాలు చెబుతారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గాడిద గుడ్డు కాదు బంగారు బాతు గుడ్డు ఇస్తుంది

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒకరిపై ఒకరు ధూషించుకుని అప్రాప్రియేషన్ బిల్లుపై కూడా చర్చ లేకుండా ముగించారు. తెలంగాణ వచ్చాక నిర్వీర్యం అయిన రంగాలు విద్యా, వైద్య శాఖలే. రాష్ట్ర బడ్జెట్‌లో 8 శాతం నిధులు కేటాయించాలి. నిర్దిష్టమైన ఆరోగ్య ప్రణాళిక ప్రకటించాలి. వైద్య శాఖలో సిబ్బంది నియామకాలు చేపట్టలేదు. అనేక ఆసుపత్రులలో సిబ్బంది లేరు. ఆసుపత్రుల నిర్మాణం పూర్తి చేయడం లేదు, ఎక్విప్మెంట్ కూడా లేదు.

బస్తీ దవాఖానల్లో సైతం బీపీ , షుగర్ ట్యాబ్లెట్‌లు కూడా అందుబాటులో లేవు. సీ సెక్షన్ ఆపరేషన్‌లు 60 శాతం ఉన్నాయని కాగ్ రిపోర్ట్ చెబుతోంది.నార్మల్ డెలివరీలు పెంచేందుకు ఏం చేస్తున్నారు. రాష్ట్రం నడవాలంటే కయ్యం పెట్టుకోవడం కాదు మనకు ఇవి కావాలని ఒక రిపోర్టు ను రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులకు ఎందుకు ఇవ్వరు?

కేసీఆర్ బాటలో నడవాలి, కేంద్ర ప్రభుత్వం ను బద్నాం చేయాలి అని చూస్తున్నారు. వచ్చిన నిధులను తీసుకుంటాం. కయ్యం పెట్టుకుంటాం అంటే ప్రజలు తెలివి లేని వారు కాదు తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని ప్రజలందరికీ తెలుసు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి పార్థసారధి

**తిరుమల,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సమస్యలపై అలుపెరగక పోరాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయుచున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్‌కి తిరుమల ఏడు కొండల స్వామి ఆశీస్సులు అండదండలు ఉండాలని కోరుకున్నా నని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి పేర్కొన్నారు.

ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో మంత్రి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అల్పాదాయ వర్గాలకు చెందిన పేద ప్రజలకు, అలాగే జర్న లిస్టులకు



కూడా తక్కువ ధరతో ఇల్లు అందించాలని సమున్నత లక్ష్యంతో ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు గృహ నిర్మాణ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.

టిడ్కో ఇల్లు, పిఎంఎవై కింద పురోగతిలో ఉన్న ఇల్లు, పెండింగ్ ఇళ్ళ నిర్మాణాలను ఒక ప్రణాళిక బద్ధంగా లక్ష్యాలను నిర్దేశించుకుని ఒక సంవత్సరంలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేసేలా ముఖ్యమంత్రి చేసిన సూచనల మేరకు లక్ష్య సాధన పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వేకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పారిస్ ఒలింపిక్స్‌కు తెలంగాణ అధికార బృందం

**హైదరాబాద్, మహానాడు:**
పారిస్‌లో జరుగుతున్న ఒలంపిక్స్ 2024 ను సందర్శించేందుకు తెలంగాణ అధికార బృందం ఈరోజు బయలుదేరింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి నేతృత్వమ్ లో ప్రభుత్వ సలహాదారులు(క్రీడలు) జితేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, వి సి & ఎండీ ఏ. సోనీ బాలాదేవి ఐఎఫ్ఎస్, ఎన్ .ప్రకాష్ రెడ్డి , కేంద్ర మాజీ మంత్రి ఎస్ వేణుగోపాల చారి, ఎం రవీందర్ రెడ్డి ఈ బృందంలో ఉన్నారు.

మన క్రీడాకారులకు నైతిక మద్దతు అందించడంతోపాటు క్రీడా స్టేడియాల సందర్శన, ఒలంపిక్స్ పోటీలకు చేసిన ఏర్పాట్లు, భవిష్యత్తులో ఒలంపిక్స్ నిర్వహణకు ఉన్న అవకాశాల పరిశీలన, వివిధ దేశాలు క్రీడల్లో అభివృద్ధి సాధించడానికి అనుసరిస్తున్న విధానాలు, పతకాల పట్టికలో వివిధ దేశాలు ముందంజలో ఉండడానికి దోహదం చేస్తున్న కారణాలు పరిశీలించదానికి తెలంగాణలో అత్యుత్తమ క్రీడా విధానాన్ని ప్రకటించే ముందుకు ఈ క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ప్రభుత్వం




భావించినట్లు తెలుస్తోంది.

ఈ పర్యటన ద్వారా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశిస్తున్న క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఉపయోగపడేటట్లు, మన రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి దోహదం చేసే ఆలోచనలకు దారితీస్తుందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేన రెడ్డి అభిప్రాయపడ్డారు

# జగనన్న కాలనీల్లో జగమంత అవినీతి

- **స్థలాల కొనుగోళ్ల, ఇళ్ల నిర్మాణంలో భారీ అవకతవకలు**
- **ఏ లే అవుట్ చూసినా రూ.వందల కోట్ల పక్కదారి**
- **పేదల ఇళ్ల పేరుతో పెద్దలు ఆడిన అవినీతి నాటకం**
- **పేదల ఇళ్ల పథకం పై సమగ్ర విచారణ జరగాలి**
- **కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో పనులు చేయాల్సిందే**
- **తెనాలి నియోజకవర్గంలో లే అవుట్లను పూర్తి స్థాయిలో పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

**తెనాలి,మహానాడు:**
'ప్రజా ధనాన్ని కొల్లగొట్టి సొంత ఆస్తులను పెంచుకోవడానికే గత పాలకులు జగనన్న కాలనీల పథకం తీసుకొచ్చారు తప్ప పేదలకు మేలు చేయడానికి కాద'ని ఆహార, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.



పేదల ఇళ్ల స్థలాల కోసం భూముల కొనుగోళ్లనూ, గృహ నిర్మాణంలోనూ భారీ అవినీతికి పాల్పడ్డారని అన్నారు.

రైతుల నుంచి ఎకరా కోటి రూపాయలకు కొనుగోలు చేసి ప్రభుత్వానికి నాలుగైదు రెట్లు ఎక్కువకు విక్రయించి భారీగా ప్రజాధనాన్ని లూటీ చేశారని చెప్పారు. ప్రజా ధనాన్ని దోచుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షిస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల నిర్మాణానికి ఇస్తున్న ఆర్థిక సాయాన్ని త్వరలోనే పెంచుతామని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

ఆదివారం తెనాలి నియోజకవర్గంలో గృహ నిర్మాణం, ఇళ్ల స్థలాల పట్టాలు సమస్యలపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకు ముందు పెదరావూరు, సిరిపురం, దావులూరు ప్రాంతాల్లో పేదల కోసం నిర్మిస్తున్న లే అవుట్లను పరిశీలించారు. లబ్ధిదారులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కాలనీల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన సదస్సులో మనోహర్ మాట్లాడుతూ "కాగితాల్లో చూపించిన దానికి, వాస్తవ పరిస్థితికి అసలు పొంతన లేదు. వందల కోట్లు ఖర్చు అయినట్లు చూపిస్తున్నారు తప్ప కనీసం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించలేకపోయారు.

### చెరువుల్లా మారిన లే అవుట్లు

చిన్నపాటి వర్షానికి లే అవుట్లు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లు, డ్రైనేజీ, తాగు నీరు, కరెంటు.. ఇలా ప్రతీది సమస్యే. పట్టాలు ఇచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా లబ్ధిదారులు తమకు మంజూరు చేసిన స్థలం ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితి. మరికొంత మంది లబ్ధిదారులను ఇళ్లు నిర్మిస్తామని డబ్బులు తీసుకొని కాంట్రాక్టర్లు మోసం చేశారు.

అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిపోతున్నాయి. ముఖ్యంగా గంజాయి బ్యాచ్, మందు బాబులు రెచ్చిపోతున్నారు. సొంతింటి కోసం కలలు కన్న ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా చేస్తాం. వచ్చే ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం నింపుతాం.

### 78 ఎకరాలు... రూ.399 కోట్లా..?



పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం పెదరావురులో 78 ఎకరాల స్థలం కొన్నారు. ఇక్కడ రైతుల నుంచి ఎకరా రూ.90 లక్షల నుంచి కోటి రూపాయలకు కొనుగోలు చేశారు. ప్రభుత్వానికి మాత్రం రూ.399 కోట్లకు విక్రయించారు. ఇక్కడ ఒక్క చోటే దాదాపు రూ.300 కోట్ల ప్రజాధనం దోచుకున్నారు. ఈ లే అవుట్లో 3792 మంది లబ్ధిదారులకు ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు. మొదటి విడతలో 1900 ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

నాలుగేళ్లు అవుతోన్న ఇప్పటికి నిర్మించింది 489 ఇళ్లే. అది కూడా అరకొర వసతులతో. అలాగే సిరిపురం లేఅవుట్ లో 9735 లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు అయ్యాయి. మొదటి విడతలో 3338 ఇళ్లు నిర్మించాలి. కానీ ఇప్పటికి నిర్మించింది 250 ఇళ్లే. నివాసం ఉంటున్నది మూడు కుటుంబాలే. దవులూరు లే అవుట్లో 356 ఇళ్లు మంజూరు అయితే పూర్తి చేసింది 86 మాత్రమే. ప్రతి లే అవుట్లో సవాలక్ష సమస్యలు. బటన్లు నొక్కా... బటన్లు నొక్కా అని పదే పదే చెప్పిన జగన్ ఎవరికి లబ్ధి చేకూర్చారో మాత్రం చెప్పలేదు.

### నెల రోజులు సమయం ఇవ్వండి

తెనాలి నియోజకవర్గం పరిధిలో ఉన్న మూడు లేఅవుట్లను వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. వచ్చే ఉగాదికి ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి గృహ ప్రవేశాలు జరిగేలా చేస్తాం. అంతకు ముందు ఈ నెల రోజుల్లో ఎవరి ఇళ్ల



స్థలం ఎక్కడుందో అర్థమయ్యే విధంగా లేఅవుట్ బయట రోడ్ నెంబర్, ఫ్లాట్ నెంబర్‌తో బోర్డులను ఏర్పాటు చేస్తాం. లబ్ధిదారులను మోసం చేసిన కాంట్రాక్టర్లకు రెండు వారాల సమయం ఇస్తున్నాం.

మధ్యలో వదిలేసిన ఇళ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టకపోతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. కాలనీల్లో నివాసం ఉంటున్న కుటుంబాలకు రక్షిత మంచినీటిని అందించే ఏర్పాటు చేస్తాం. గృహ నిర్మాణ శాఖ నుంచి లబ్ధిదారులకు రావాల్సిన బకాయిలను విడుదల అయ్యేలా చేస్తాం. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. తెనాలి నియోజకవర్గంలో ఉన్న ఈ మూడు లేఅవుట్లను ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దుతాం.

### కదిలి వచ్చిన యంత్రాంగం

గృహ నిర్మాణం, ఇళ్ల స్థలాల పట్టాలు సమస్యలపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం కదిలివచ్చింది. గృహ నిర్మాణం శాఖ, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయతీ రాజ్, ట్రాన్స్ కో, పబ్లిక్ హెల్త్ డిపార్టమెంట్ అధికారులు హాజరై లబ్ధిదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇందు కోసం లేఅవుట్ల దగ్గర ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో లబ్ధిదారుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని నాదెండ్ల మనోహర్ ఆదేశించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 05, ఆగస్టు 2024



రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట మునిసిపాలిటీ పరిధిలోని కుర్మల్ గూడలోని బంగారు మైసమ్మ ఆలయంలో జరుగుతున్న బోనాల ఉత్సవాలకు హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు జరిపించి మొక్కులు చెల్లించుకున్న ఉప ముఖ్యమంత్రి.



## మక్కాయాత్రకు తరలి వెళ్ళిన 35 కుటుంబాలు..

- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:**

పట్టణంలోని మసీదు మాన్యంలో 35 ముస్లిం కుటుంబాలు ఆదివారం మక్కా యాత్రకు ( ఉమ్రా) బయలుదేరారు. సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలల్లో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొని మక్కాయాత్ర తరలి వెళ్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. నియమ, నిబంధనలతో, క్రమ శిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తూ మక్కా యాత్రకు తరలి వెళ్తున్న వారిని సందర్శించి ప్రార్థనలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మక్కాయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకొని రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు..

## జీవీఎల్‌కు మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ, మహానాడు:**

ఇటీవల ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ల కోసం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అవసరమని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన నేపథ్యంలో...



బిజెపి జాతీయ నాయకులు జీవీఎల్ నరసింహారావు మొదటినుండి ఈ వర్గీకరణ గురించి పార్లమెంట్లో అనేక సందర్భాలలో ప్రస్తావిస్తూ, సమర్థిస్తూ వర్గీకరణకు నైతికంగా మొదటి నుండి తన మద్దతును తెలియజేసినందుకు ఈరోజు ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ జీవీఎల్‌ని ఢిల్లీలోని వారి స్వగృహంలో కలిసి కృతజ్ఞతలు మరియు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు తన జీవితాన్ని మొత్తం అంకితం చేసి దశాబ్దాలుగా ఎడతెగని పోరాటం జరిపిన మంద కృష్ణ మాదిగ కృషి ఫలితమే ఈ తీర్పు అని జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా శ్రీ మంద కృష్ణ మాదిగకి జీవీఎల్ స్వీట్ తినిపిస్తూ వారికి, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఈ తీర్పు ద్వారా లబ్ధి చేకూరే వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జనసేన నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలి

- దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్

**దర్శి,మహానాడు:** ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో ఈరోజు దర్శి జనసేన పార్టీ కార్యాలయం నందు క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి క్రియాశీలక వాలంటీర్లు ఎవరెవరు ఎన్నెన్ని సభ్యత్వాలు చేశారనే విషయాలపై చర్చించారు. ఐదు మండలాల నాయకులతో మాట్లాడి జనసేన పార్టీని ప్రతి గ్రామంలో ముందుకు వెళ్లాలని పార్టీ చేరికలు గురించి అలాగే నామినేట్ పదవులు గురించి ఐదు మండలాల నాయకులతో చర్చించడం జరిగింది. నియోజకవర్గంలో ఎక్కడ



ఎవరు విభేదా లతో ఉండకూడదని అందరు కలిసికట్టుగా ముందుకు పోయి పార్టీ బలోపేతం చేసేవిధంగా అందరు కష్టపడాలని గరికపాటి వెంకట్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు.

## పల్నాడు కలెక్టర్ సీసీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు..

**పల్నాడు,మహానాడు:**



గతంలో పల్నాడు జిల్లా కలెక్టర్ సిసి (క్యాంపస్ క్లర్క్) గా పనిచేసిన జానీ భాషా పై నరసరావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. తమను లైంగికంగా వేధిస్తున్నాడని ఇటీవల జానీబాషాపై కలెక్టరేట్లో పని చేసే మహిళ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఆరోపణలు నిజమని తేలడంతో ఎస్సీ ఎస్టీ లైంగిక వేధింపుల కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం అచ్చంపేట డిప్యూటీ ఎమ్మార్వో గా జానీ బాషా పనిచేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.





# మార్చికల్లా దేశవ్యాప్తంగా 4G సేవలు

- 4G టవర్స్ పరిశీలనలో పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:**

దేశవ్యాప్తంగా వీలైనంత వేగంగా 4G సేవలు విస్తరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. సెప్టెంబర్ కల్లా 70%, మార్చి లోపు 100% 4G సేవలను దేశవ్యాప్తంగా అమలు చేయబోతున్నాం.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు.

తాడికొండలోని బి.ఎస్.ఎన్.ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 4G టవర్‌ను పెమ్మసాని స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించడంతో పాటు టెస్ట్ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బేస్ టవర్ స్టేషన్ (బి. టి. ఎస్.)ను ఆయన ప్రారంభించారు. ఆ తరువాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెమ్మసాని మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని ప్రజలు ఎక్కువ ధరలతో ఫోన్ రీఛార్జ్‌లు చెల్లించి ఫోన్‌సర్వీసులు ఉపయోగించుకోలేని పరిస్థితి ఉందన్నారు. రీఛార్జ్ ధరలు పెరగడం వల్ల ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితిని మార్చాలనే ఉద్దేశంతో బిఎస్ఎన్ఎల్‌ను 4G సేవలతో ఆధునీకరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయని వివరించారు. అందులో భాగంగానే తాను 4G టవర్‌ను పరిశీలించి టెస్టులు జరిపామని తెలిపారు.

ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలలుగన్న విధంగా ప్రజలకు ఉన్నతమైన ఫోన్ సేవలు అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా ఏపీలో క్వాలిటీతో కూడిన 4G సేవలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అతి తక్కువ ధరలకే ఇంటర్నెట్ సేవలను ప్రజలు వినియోగించుకోవడమే లక్ష్యంగా కేంద్రం ఈ 4G టవర్లను సిద్ధం చేస్తుందన్నారు.

అనంతరం బి.ఎస్.ఎన్.ఎ.ల్ సిఎండి రాబర్ట్ జె. రవి, ఏపీ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శేషాచలం మాట్లాడుతూ ఏపీలో 300 లొకేషన్లను రెడీ చేసుకుని టెస్టులు చేస్తున్నామని, 400 సెంటర్లలో టవర్స్‌కు ఎక్విప్మెంట్‌ను ఇన్స్టాల్ చేసి 4G సేవలు అందించడానికి సమాయత్వం అవుతున్నామని తెలిపారు.







రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలి నియోజక వర్గం పెదరావూరులోప్రభుత్వ గృహ నిర్మాణ పథకంలో భాగంగా నిర్మిస్తున్న కాలనీని పరిశీలించారు. గృహ నిర్మాణ స్థితిగతులపై అధికారులతో, లబ్ధిదారులతో చర్చించారు.



# రమాదేవి మృతితో రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**వినుకొండ, ఆగస్టు 4 (మహానాడు):**

మండలంలోని ఏనుగుపాలెం గ్రామానికి చెందిన చింతల రమాదేవి మృతి చెందిన సంఘటన వైసిపి ఆపధర్మ ప్రభుత్వం ఉన్న సమయంలో జరిగిందని ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న బ్రహ్మనాయుడు ఆ కుటుంబ సభ్యులను కనీసం పరామర్శించలేదని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. ఆనాడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న తాను స్థానిక పోలీసులతో మాట్లాడి కేసుకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో బయట పెట్టాలని కోరినట్లు తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు తో కలిసి ఆదివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జీవి మాట్లాడుతూ, బొల్లా బ్రహ్మనాయుడు రాజకీయ లబ్ధి పొందేందుకు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని అన్నారు. ఏనుగుపాలెం గ్రామంలో రమాదేవి మే 18న చనిపోయిందని చెప్పారు. ఆనాడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్ట్ రాలేదని పోలీసులు తెలిపారని రిపోర్టు వచ్చిన వెంటనే భాద్యులపై చర్యలు ఉంటాయన్నారు. రమాదేవి మృతి రాజకీయాలకు సంబంధం లేని విషయం అన్నారు. అయితే ఆమె మృతిపై అనుమానాలు ఉన్నాయని దోషులు ఎవరైనా శిక్షించటం జరుగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయ్ వివేకానంద రెడ్డి హత్య జరిగి ఐదేళ్లు వైసిపి పాలనలో దాన్ని ఏనాడు బొల్లా ఖండించిన దాఖలా లేదన్నారు. అలాగే పల్నాడు జిల్లాలో అనేక హత్యలు జరిగితే బ్రహ్మనాయుడు ఏనాడు నోరు మెదపలేదని చెప్పారు. ఇప్పుడైనా మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు నిజాలు మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. రషీద్ హత్యకు రాజకీయ రంగు



పులిమేరని, రషీద్ మరణానికి మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడే కారణమని ఆయన అసమర్థత వల్లే రషీద్ హత్య జరిగిందని అలాగే జిలానీ హంతకుడుగా మారాడని అన్నాడు. ఇప్పటికైనా బ్రహ్మనాయుడు వాస్తవాలు మాట్లాడాలన్నారు. వేల్పూరులో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తే దాన్ని కూడా బ్రహ్మనాయుడు జీర్ణించుకోలేకపోతున్నారని గొడవలను బ్రహ్మనాయుడును ప్రేరేపిస్తే బొక్కలో వేపిస్తానని హెచ్చరించారు. నూజెండ్ల మండలంలోని మూర్తిజపురంలో దొంగ ఆధార్ కార్డులతో పలువురు పెన్షన్లు పొందాలని ప్రతి గ్రామంలో 10 నుంచి 20 మంది దొంగ పత్రాలతో ఆధార్లో పుట్టిన తేదీలు మార్చి పెన్షన్లు పొందినట్లు చెప్పారు. అటువంటి వారి జాబితాను జిల్లా కలెక్టర్‌కు అందజేసి చర్యలు తీసుకునే విధంగా తీసుకునే విధంగా కృషి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి 50 రోజులు కూడా కాలేదని అప్పుడే మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అక్కసు వెలుబుచ్చుతున్నారని అన్నారు. ఇప్పుడైనా మాజీ ఎమ్మెల్యే బొల్లాకు జ్ఞానోదయం కలగాలని రాజకీయలో పరిపక్వత రావాలని అన్నారు. సాగర్ లో డెడ్ స్టోరేజీ ఉంటే 5 టీఎంసీలు నీటిని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కృషితో విడుదల చేయించినట్లు తెలిపారు. నేడు వినుకొండ పట్టణంలో ప్రతిరోజు మంచినీటి సరఫరా జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో బ్రహ్మనాయుడు చేసిన భూకబ్జాలు, పెట్టించిన తప్పుడు కేసులు, దుర్మార్గాలను త్వరలోనే వెలికితీయడం జరుగుతుందని మక్కెన వివరించారు. సమావేశంలో పలువురు బిజెపి నాయకులు మేడం రమేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే టిడిపి బలం

- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెమ్మసాని

**గుంటూరు,మహానాడు:**

'నీతి నిజాయితీ స్వచ్ఛతకు ఎన్టీఆర్ నిలువెత్తు నిదర్శనం. 40 ఏళ్ల టిడిపి ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదిరించి నిలబడిందంటే కార్యకర్తలు, నాయకులే కారణం.' అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గారు అన్నారు.

గుంటూరులోని 39 వ డివిజన్, మారుతీ నగర్‌లో టిడిపి సీనియర్ కార్యకర్త సింగిశెట్టి వీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని పెమ్మసాని చంద్రశేఖర్ గారు ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం టిడిపి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో



పెమ్మసాని మాట్లాడుతూ కార్యకర్తలను ఆదుకోవడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామన్నారు. స్థానికంగా రోడ్లు, డ్రైన్లు తదితర సమస్యల పరిష్కారానికి కృషి



చేస్తున్నామని, కార్పొరేషన్ కమిషనర్‌తో మాట్లాడి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని వివరించారు. వైసీపీ కార్పొరేటర్‌లను కూడా కలుపుకుంటూ వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మహమ్మద్ నశీర్ అహ్మద్, టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, టిడిపి నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, టిడిపి బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, మాజీ కార్పొరేటర్ ముత్తినేని రాజేష్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ మాజీచైర్మన్ మద్దిరాల మ్యాని తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 05, ఆగస్టు 2024

# రెండూ 2025లోనేనా?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పెండింగ్ సినిమాలు పూర్తి చేసేదెప్పుడు? ఎప్పటి నుంచి పవన్ జీ మళ్లీ డేట్లు కేటాయిస్తారు? పూర్తి చేసి వాటిని ఎప్పుడు రిలీజ్ చేస్తారు? కొత్త సినిమాల సంగతేంటి? ఇలా చాలా ప్రశ్నలే అభిమానుల్లో తలెత్తుతున్నాయి. పవన్ కళ్యాణ్ని రాజకీయాల్లో సక్సెస్ చేయాలనుకున్నారు అభిమానులు చేసి చూపించారు. అసెంబ్లీకి పంపించడమే కాదు ఏకంగా డిప్యూటీ సీఎం హోదాని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించారు. అన్నదే ఆసక్తికరంగా మారింది. సెప్టెంబర్ లో -ఓజీ ని పూర్తి చేసి రిలీజ్ చేస్తామని నిర్మాత అన్నారు. కానీ అది సాధ్యం కాదని తేలి పోయింది. డిసెంబర్లోనైనా రిలీజ్ కి అవకాశం ఉండేది. ఇంతవరకూ పవన్ నోట సినిమా అనే మాట రాలేదు. నిత్యం పాలన పరంగా బిజీగా ఉండటం తప్ప సినిమా గురించి ఇంతవరకూ ఎక్కడా మాట్లాడలేదు. ఓజీ పరిస్థితే ఇలా ఉందంటే? హరి హర వీరమల్లు సంగతేంటి? అంటూ ఆ విషయం పెరుమాళ్లకే తెలియాలి. ఓజీ అంత వీజీగానూ ఆసినిమా షూటింగ్ పూర్తి చేయడం కుదరదు. సోషియా ఫాంటసీ సినిమా కాబట్టి ఎంతో ఫోకస్‌గా పని చేయాల్సిన సినిమా అది. ఈ నేపథ్యంలో ఓజీ, హరిహర వీరమల్లు రెండు సినిమాల రిలీజ్ 2025లో నేనే ఓ లీక్ అందింది. 2025 ద్వితియార్ధంలో ఓజీ...ఏడాది చివర హరిమర



సెప్టెంబర్ లోకూడా ఏదో ప్రచారం చిత్రం రిలీజ్ చేసి అభిమానుల్ని సంతృప్తి పరచడం తప్ప! చేసేందే లేదని తెలుస్తుంది. ఇప్పటికే ఆ సినిమా పెండింగ్ షూటింగ్‌కి డేట్లు కేటాయించి..షూట్ కి హాజరైతే సెప్టెంబర్ కాకపోయినా అక్టోబర్, వీరమల్లు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశా లున్నాయని వినిపిస్తుంది. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే? 2025 మిడ్ లోనే సురేందర్ రెడ్డి కమిట్ అయిన ప్రాజెక్ట్ ని పట్టాలెక్కించాలని పవన్ భావిస్తున్నారుట.

## వయనాడ్ విపత్తు సహాయార్థం
## విరాళం ప్రకటించిన సంయుక్త



వయనాడ్ విపత్తు బాధితులకు అండగా నిలబడేందుకు చిత్ర పరిశ్రమలోని పలువురు స్టార్స్ ముందుకొస్తున్నారు. తాజాగా స్టార్ హీరోయిన్ సంయుక్త వయనాడ్ బాధితుల సహాయార్థం కొంత సాయం చేసింది. వయనాడ్ లో సహాయ కార్యక్రమాలు చేస్తున్న విశ్వశాంతి ఫౌండేషన్ కు చెక్ ను సంయుక్త అందజేసింది. ఈ సందర్భంగా సంయుక్త సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ - వయనాడ్ ప్రజలకు ఎదురైన విపత్తు ఎంతో బాధను కలిగిస్తోంది. ఈ కష్ట సమయంలో వారికి అండగా నిలబడి, నా వంతు సపోర్ట్ అందిస్తున్నా. విశ్వశాంతి ఫౌండేషన్ వారు వయనాడ్ లో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు నా వంతు సహాయం అందించా. వయనాడ్ కు సపోర్ట్ గా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రిక్వెస్ట్ చేస్తున్నా. అక్కడి ప్రజలు ఈ విపత్తు నుంచి కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. అంటూ పేర్కొంది. సొసైటీకి తన వంతుగా ఏదైనా చేయాలనే తపన ఉన్న సంయుక్త ఇప్పటికే మహిళా సాధికారత, నిస్సహాయ స్త్రీలను ఆదుకునేందుకు ఆదిశక్తి అనే ఫౌండేషన్ స్థాపించి సేవలు అందిస్తోంది.

## ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్‌లో సత్తా చాటిన "బేబి"



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రల్లో మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మాణంలో దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన కల్ట్ బ్లాక్ బస్టర్ బేబి మరో హిస్టారిక్ ఫీట్ చేసింది. తాజాగా జరిగిన ఫిల్మ్ ఫేర్ సౌత్ 2024 అవార్డ్స్ లో బేబి సినిమాకు 5 అవార్డ్స్ దక్కాయి. 8 నామినేషన్స్ లో 5 అవార్డ్స్ గెల్చుకుంది బేబి. బేబి సినిమాలో ది బెస్ట్ పర్ ఫార్మెన్స్ ఇచ్చిన వైష్ణవి చైతన్య బెస్ట్ యాక్ట్రెస్ గా, క్లాసిక్ ఇమేజ్ తో పాటు కమర్షియల్ సక్సెస్ సాధించి 100 కోట్ల గ్రాసర్ గా నిలిచినందుకు బెస్ట్ ఫిల్మ్ గా, తన మ్యూజిక్ తో బేబికి ప్రాణం పోసిన విజయ్ బుల్గానిన్ బెస్ట్ మ్యూజిక్ కంపోజర్ గా, ఓ రెండు మేఘాలిలా పాటతో టైటిల్స్ నుంచే సినిమాలో ప్రేక్షకుల్ని లీనం చేసేలా సాహిత్యాన్ని అందించిన అనంత్ శ్రీరామ్ కు బెస్ట్ లిరిసిస్ట్‌గా, ఈ పాట అందంగా పాడిన శ్రీరామ చంద్ర బెస్ట్ సింగర్‌గా అవార్డ్స్ దక్కాయి.

## 'విశ్వంభర' హైదరాబాద్‌లో
# క్లైమాక్స్ షూటింగ్



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ సోషియో-ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' సంక్రాంతి రిలీజ్ కి సిద్ధంగా ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సహా ప్రొడక్షన్ పనులు జరుగుతున్న ఈ సినిమా షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చిత్రీకరణ జరుపుకుంటున్న 'విశ్వంభర' క్లైమాక్స్‌కు చేరుకుంది. ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజువల్ వండర్ గా వుండబోతోంది. వశిష్ట క్రియేటివ్ అప్రోచ్ తో ఫాంటసీ ఎలిమెంట్స్ ని విజువల్ గా మహాఅద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు.

ఈ ఇంటెన్స్ క్లైమాక్స్ కి ఇండియన్ టాప్ యాక్షన్ కొరియోగ్రాఫర్ అన్ల్ అరసు యాక్షన్ డిజైన్ చేస్తున్నారు. తన అద్భుతమైన యాక్షన్ కొరియోగ్రతో క్లైమాక్స్ అవుట్ స్టాండింగ్ గా వుండబోతోంది. క్లైమాక్స్ ప్రేక్షకుల అంచనాలను మించి వుంటుంది. క్లైమాక్స్ సీక్వెన్స్ స్కేల్, స్కోప్ చాలా గ్రాండ్‌గా వుంటాయి, ఇందులో మ్యాసీవ్ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్‌లతో మూవీ ఫాంటసీ నెక్స్ట్ లెవల్ వుండబోతున్నాయి. ఈ క్లైమాక్స్ షోడౌన్‌లో చిరంజీవి చరిష్మాటిక్ ప్రజెన్స్ తో విశ్వంభర మునుపెన్నడూ లేని ఎక్స్ పీరియన్స్ ని అందించడానికి సిద్ధంగా వుంది. ఫైనల్ యాక్ట్ మూవీలో హైలైట్, గ్రాండియర్ గా ఉండబోతోంది.

ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాతలు విక్రమ్, వంశీ, ప్రమోద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న విశ్వంభర లో ప్రముఖ నటీనటులు, టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ కీలక పాత్రలు పోషిస్తుండగా, కునాల్ కపూర్ పవర్ ఫుల్ రోల్ లో కనిపించనున్నారు.

వయనాడ్ బాధితులకు మెగా విరాళం

కార్గిల్ వార్ సందర్భంలో కానీ, గుజరాత్ భూకంపం సంభవించినప్పుడు, సునామీ వచ్చి ప్రజలు ఇక్కట్లు పడుతున్నప్పుడు, ఉత్తరాఖండ్ వరదలు, కోనసీమ వరదల సమయంలో కానీ, వైజాగ్‌లో హుదూద్ వచ్చినప్పుడు, కోవిడ్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు.. ఇలా ఒకటేమిటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారికి అండగా నిలబడుతూ తనదైన స్పందనను తెలియజేసే మొట్టమొదటి వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి. ఇప్పుడు కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

## ఫిల్మ్‌ఫేర్ అవార్డులను స్వీప్ చేసిన నాని దసరా



నేచురల్ స్టార్ నాని హై-ఆక్టేన్ మాస్, యాక్షనర్ 'దసరా' ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్‌లో రిమార్కబుల్ ఇంపాక్ట్ ని చూపింది, ఆరు వేర్వేరు విభాగాలలో అవార్డులు గెలుచుకొని స్వీప్ చేసింది. ధరణి క్యారెక్టర్ లోఅదరగొట్టిన నాని ప్రతిష్టాత్మకమైన ఉత్తమ నటుడు అవార్డు అందుకున్నారు. సినిమా విడుదలైన తర్వాత విమర్శకుల ప్రశంసలు అందుకున్న నాని ఇప్పుడు ప్రతిష్టాత్మక అవార్డు గెలుపొందారు. వెన్నెల పాత్రలో అత్యద్భుతమైన నటనకు గానూ కీర్తి సురేష్ ఉత్తమ నటి అవార్డును అందుకుంది. ఫిల్మ్‌ఫేర్ అవార్డులు దసరా క్రియేటివ్ అండ్ టెక్నికల్ బ్రిలియన్స్ ని కూడా సెలబ్రేట్ చేసుకుంది. ఈ సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేసిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన విజనరీ అప్రోచ్ తో గౌరవాన్ని అనుకున్నారు. తన తొలి సినిమాతోనే 100 కోట్ల బాక్సాఫీస్ వసూళ్లను సాధించిన ఫిల్మ్‌ఫేర్ అవార్డును గెలుచుకున్న తొలి డెబ్యూ డైరెక్టర్‌గా సరికొత్త మైల్ స్టోన్ ని నెలకొల్పారు. సినిమాటోగ్రాఫర్ సత్యన్ సూర్యన్ సినిమా డైనమిక్ విజువల్స్‌ను అందించడంలో అసాధారణమైన వర్క్ కి గాను అవార్డు అందుకున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా సినిమా సెట్స్, విజువల్ ఎన్విరాన్మెంట్ రూపొందించడంలో తన అద్భుతమైన పనితీరుతో అవార్డును అందుకున్నారు. ఎనర్జిటిక్, ఎంగేజింగ్ ధూమ్ ధామ్ పాటకు కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ మాస్టర్‌ను అవార్డ్ అందుకున్నారు. అవార్డు అందుకున్న అనంతరం నాని మాట్లాడుతూ.. "ఒకప్పుడు నాకు చాలా అవార్డులు రావాలనే కోరిక ఉండేది, కానీ ఇప్పుడా ఆ కోరిక తగ్గింది. నాకు అవార్డుల కోసం ఇప్పుడు బలమైన కోరిక లేదు. ఇప్పుడు నా కోరికంతా నా దర్శకులు, టెక్నీషియన్లు, నిర్మాతలు, నా సినిమాల్లో పరిచయమైన కొత్త టాలెంట్‌లు, ఇతర ఆర్టిస్టులు అవార్డులు అందుకోవాలనే. అదే నన్ను చాలా ఉత్తేజపరుస్తుంది.

## "35-చిన్న కథ కాదు" నుంచి
## ఫ్రెండ్‌షిప్ అంథమ్ సయ్యారే సయ్యా

నివేత థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఫ్రెండ్ షిప్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ సయ్యారే సయ్యా పాటని రిలీజ్ చేశారు.ఫ్రెండ్షిప్ ని సెలబ్రేట్ చేసుకునే ఈ పాటని వివేక్ సాగర్ చాలా లైవ్లీగా కంపోజ్ చేశారు. వినగానే మనసుని హత్తుకునే ఈ ట్యూన్ డిలైట్ ఫుల్‌గా వుంది. కిట్టు విస్సాప్రగడ రాసిన లిరిక్స్ చిన్ననాటి జ్ఞాపకాలను, స్నేహాలని గుర్తుకు తెస్తోంది. సింగర్ కార్తీక్ ఈ సాంగ్ జాయ్ ఫుల్ గా పాడారు. ఇన్స్టంట్ గా కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ ఫ్రెండ్ షిప్ డే పెర్ఫెక్ట్ ట్రీట్. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్ టైన్ మెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా రెడీ అవుతోంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144